



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 26 సెప్టెంబరు 2025

పేజీలు 8




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణానది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది కావున కృష్ణానది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె సబ్ డివిజన్ డిఎస్పి ఆవుల శ్రీనివా సరావు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణానది ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగులు, వంకల వద్దకు వీడియోల కోసం, సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కొల్లూరు లో 15 గ్రామాలు భట్టిప్రోలు 4 గ్రామాలు రేపల్లెలో 6 గ్రామాలను లోతట్టు ప్రాంతాలుగా గుర్తించామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. కొల్లూరు, దోనేపూడి పోతర్లంక పల్లిపాలెం రుద్రవరం గ్రామాల్లో అత్యవసరమైతే బోట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అత్యవసరమైన విపత్కరమైన పరిస్థితులు ఏమైనా ఉంటే వెంటనే సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లు కొల్లూరు 9177530308, భట్టిప్రోలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7794894544, రేపల్లె కంట్రోల్ రూమ్ నెంబర్ 9505322959, రేపల్లె రెవిన్యూ డివిజన్ 08648-293795 ఫోన్ ద్వారా



## పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం: ఎంపీడీవో

అద్దంకి, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం పొందగలరని ఎంపీడీవో వరూధిని అన్నారు. మండలంలోని మణికేశ్వరం ఎస్సీ కాలనీ వద్ద స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమంలో ఎంపిడిఓ వరూధిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రధానంగా ఇంటి పరిసరాలలో చెత్త వలన రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అన్నారు. మణికేశ్వరం గ్రామాన్ని స్వచ్ఛ మణికేశ్వరం దిశగా అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, ఆదినారాయణ, మాధ్యూస్, రూబేను, బలరామిరెడ్డి, వర్ధన్ రావు, పున్నయ్య, తిమోతి, ప్రకాష్, అనీల్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు పూజలు చేస్తున్న గవిని దంపతులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సంకటి వారి వీధిలో కాపు సంఘం మహిళా సభ్యులచే ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు. నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజైన గురువారం అమ్మవారి పూజలను గవిని నరసింహారావు..అంజమ్మ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు సందర్భంగా ప్రతినిత్యం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులచే భట్టిప్రోలు కార్తికేయ శర్మ పూజలను జరిపింశారు. ఈ కార్యక్రమాలను కమిటీ సభ్యులు యర్రంశెట్టి పద్మ,కూరేటి ధనలక్ష్మి, కూరేటి కోటేశ్వరమ్మ,జొన్నకూటి లక్ష్మి,య ర్రంశెట్టి వెంకాయమ్మ యర్రంశెట్టి వనజాక్షి,యర్రంశెట్టి శివ,య ర్రంశెట్టి శ్యామసుందరి,పావనిలు పరిరక్షించగా జొన్నకూటి వెంకటేశ్వర్లు,యర్రంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయిని అలంకరణలో కనకదుర్గ అమ్మవారు



అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలోని కనకదుర్గ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల లో భాగంగా నాలుగవ రోజు అమ్మవా రిని కాత్యాయిని అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అర్చకులు చందలూరు జగదీష్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు చేశారు. ఆలయ నిర్వహా కులు వడ్లమూడి సురేంద్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాద వితరణ జరిగింది.



## స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా బహుళ ప్రయోజనాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని ఎంపీడీవో వరూధిని లబ్ధిదారులకు వివరించారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్మార్ట్ రేషన్ కార్డులను' ఆమె గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా సరుకులు సులభతరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ముందుగా చిన కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐటీడీపీ కోఆర్డినేటర్ కరిముల్లా, సచివాలయ సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## పిల్లలు ఎదుగుదలకు చిరుధాన్యాలు దోహదం: సిడిపిఓ




అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిల్లల ఎదుగుదలకు చిరుధాన్యాల ఎంతగానో దోహదపడతాయని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు. గురువారం గోవాడ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలాను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి పాల్గొని మాట్లాడుతూ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న వయసును బట్టి బరువు పెరగాలన్న వారికి పౌష్టికాహారం ఎంతగానో అవసరం అన్నారు. చిరుధాన్యాలలో అలాంటి పోషకాహార లక్షణాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటలక్ష్మి, సర్పంచ్ విజయలక్ష్మి,సూపర్వైజర్ విజయలక్ష్మి, కార్యదర్శి కోమలి,వైద్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు సుధారాణి,సుమ,రత్నకుమారి,ఎం రత్నకుమారి,గర్భవతులు,తల్లులు పాల్గొన్నారు.

**అమృతలూరు సెక్టార్ పరిధిలోని...**

అమృతలూరు సెక్టార్ పరిధిలోనే సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో మూల్పూరు అంగన్వాడి కేంద్రంలో పోషక మాసోత్సవాలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల పై అంగన్వాడీలు, పంచాయతీ సిబ్బంది దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, సూపర్వైజర్ నాంచారమ్మ,అంగన్వాడీ కార్యకర్తలు పుష్పావతి,తల్లులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో స్వచ్ఛతా హి సేవ




చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాలతో అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని చుండూరు మండలంలోని దుండుపాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవాలలో భాగంగా స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ జన సంచారం అధికంగా ఉన్నచోట చెత్త కనిపించరాదని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాల ప్రాంతాలను కార్యకర్తలు శుభ్రపరచారన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాం తాలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హైమావతి,వెంకటేశ్వరమ్మ,అనూష, నాగేంద్ర మ్మ, భ్రమరాంబ,శివలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

**మోదుకూరు సెక్టార్ పరిధిలో.:** మోదుకూరు సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో మోదుగురు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత పిల్లల పెరుగుదలకు విషయాలపై తల్లులకు గర్భవతులకు అవగాహన కల్పించారన్నారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్ర మాలను సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి చేతుల మీదుగా అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఇంద్ర ప్రియదర్శిని, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వావలంబన గల ఆర్థిక వ్యవస్థ గ్రామాభివృద్ధికి ఆధారం



నగరం, మేజర్‌న్యూస్: వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థతోపాటు స్వావలంబన కలిగిన ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారమని పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ భావించారని, సమగ్ర మానవ తావాదం అనే రాజకీయ తత్వాన్ని ఉపాధ్యాయ రూపొందించారని పలువురు బీజేపీ నాయకులు అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక మండలంలోని నగరం, జంగంలంక, కారంకివారిపాలెం గ్రామాల్లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని స్థానిక మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొలగాని సునీత, మండల కన్వీనర్ అంకెం శివనాగేశ్వరరావు, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బేగ్, బిజేపీ నాయకులు వై. చింతయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రేపల్లె ఎంపీడీవోగా సిహెచ్ రవిబాబు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె ఎంపీడీవో గా సిహెచ్ రవిబాబు బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కాకుమాను మండలంలో ఈవో వీఆర్డి గా పని చేస్తూ పదోన్నతపై రేపల్లె రావటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది కార్యదర్శులు ఆయనను అభినందించారు. అనంతరం మండల కార్యాలయ అధికారి రమేష్ బాబు ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నారు. ఆయన వద్ద నుండి రవిబాబు బాధ్యతలు స్వీకరించారు.



## నారీ సశక్త్ పరివార్ అభియాన్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని. మండలంలోని లక్కవరం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మహిళ ఆరోగ్య పరిరక్షణ, బాల్య వివాహాలు అరికట్టుట, చిన్న వయసులో గర్భధారణ వలన అనార్థలు, మహిళలు వయస్సును బట్టి చేయించుకోవాల్సిన పరీక్షలు వంటి వివరాలను తెలియజేశారు. హెచ్ఓ చంద్ర శేఖర్ బాబు గ్రామస్తులు బొడ్డు హనుమారెడ్డి, వెంకటసు బ్బారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే ఉచిత కార్పోరేట్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతి రావు అన్నారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్ప్ హాస్పిటల్ విజయవాడ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ నాగకిరణ్ పాల్గొని బిపి ,షుగర్,ఈ సి జి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరావు ,డాక్టర్ నాగకిరణ్,పఠాన్ అహ్మద్ బాష మాట్లాడారు. చింతాయపాలెం సొసైటీ ప్రెసిడెంట్ మద్దిబోయిన బుల్లియ్య ,బహదూర్ బాష, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రజా సేవకే అంకితం

**జయంతి వేడుకల్లో బిజెపి రాష్ట్ర నేతలు నిర్మల కిషోర్, శ్రీనివాస్**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రజా సేవకే అంకితం చేశారని బిజెపి రాష్ట్ర నేతలు కొనియాడారు. గురు వారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో గురు వారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగాబిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్ హాజరై మాట్లాడారు. సమైక్య భారత దేశంకోసం ఆయన వ్యాసాల ద్వారా రచనల ద్వారా యువతను ఉత్తేశ పరిచిన గొప్ప మానవతావాది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వివరించారు. ఈ సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గొప్ప మానవతావాది అని రాజకీయం గా ఒక జాతీయ భావాలు కలిగిన భారతీయ జనసంఘ్ పార్టీనీ స్థాపించి మంచి ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తులు పార్టీలో చేరి పనిచేయడం మూలముగా అదే జనసంఘ్ పార్టీ ఈ రోజు బిజెపి గా అవతరించి మోడీ నాయకత్వంలో ముందుకెళు ్లతోందని కొనియాడారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సి యోగయ్య యాదవ్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానంతోనే అనేక మంది వ్యక్తులు పార్టీ లోచేరి ఈ రోజు బిజెపి రూపంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 3సార్లు దేశానికి ప్రధాన మంత్రిగా ఉంటూ అన్నీ వర్గాల సంక్షేమమే లక్ష్యం గా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని వివ రించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బి.విజయరావు, శివాజీ యాదవ్, పి.దామోదర్ శ్రీలక్ష్మి, వై. సత్యవతి, విజయలక్ష్మి, జే.రమాదేవి, ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ.సీతారామయ్య, కాటా రాధా కృష్ణమూర్తి, కొఠారి సుధాకర్ యాదవ్, పి. తిరుమలరావు, రాజేష్ వర్మ పి. మధు యాదవ్, సంజీవ్‌కుమార్, వై.సిరీస్, తానికొండసురేష్ యాదవ్, గుర్రం సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాళ్‌కి సూర్య కళ్యాణ్ ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఒంగోలులోని డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ వికసిత భారత్‌ట్రస్ట్ ఆఫీస్‌లో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసెల్స్ కో కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఘననివాళులు అర్పించారు. పండిట్ దీన్ దయాళ్ అనేకమందికి ఆదర్శం అని, ఆయన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. బీజేపీని పటిష్టం చేసేందుకు ఆయన ఎంతో కృషి చేశారని, తద్వారా ప్రియతమ ప్రధాని మోడీ లాంటి గొప్ప నాయకులు దేశానికి సేవ, దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, జిల్లా మాజీ కార్యదర్శి శివాజీయాదవ్, జిల్లా కార్యదర్శి విజయరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుంప కోటిరెడ్డి, జిల్లా ఐటీ కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, ఒంగోలు మండల 5 అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, ఒంగోలు మండలం 2 అధ్యక్షురాలు లక్ష్మీ, బీజేపీ నాయకులు సత్యవతి, కావూరి వాసు, సతీశ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటి వల్లే తురకపాలెంలో మాలల మృత్యుఘోష

**28మంది మాలల కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి**

**తురకపాలెం మాల పల్లె, క్వారీ కుంటను పరిశీలించిన నీలం బృందం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరు జిల్లా తురకపాలెంలో కలుషిత నీరు తాగి మృత్యువాత పడ్డ 28 మంది మాలల కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం తురకపాలెం మాల పల్లెను, మరణాలకు కారణమైన క్వారీ కుంటలను నీలం నాగేంద్రరావు అధ్యక్షతన వెళ్ళిన నిజ నిర్ధారణ కమిటీ పరిశీలించింది. అనంతరం నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ, మాలల మృత్యుఘోషపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే మాలలు మృత్యువాత పడ్డారన్నారు. తురకపాలెంలో డబ్బూరి సూర్య ప్రకాశ్ రావు అనే కాపు కులస్తుడు గ్రామ సర్పంచ్ అన్నారు. క్వారీలు నిర్వహించే కొందరు కాపు కులస్తులకు, పంచాయతీరాజ్ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు మనుషుల ప్రాణాలంటే లెక్కలేదన్నారు. మాలల్ని మనుషులుగా కూడా చూడలేదన్నారు. స్థానిక అగ్ర కుల నాయకులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ మరణాలు సంభవించాయన్నారు. ఈ నీళ్లు బర్రె గొడ్లు కూడా తగవన్నారు. ఈ కలుషిత నీరు తాగి తీవ్ర అస్వస్థతకు గురై 28 మాల కులస్తులు మరణించారన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేంత వరకూ తమ ఆందోళన కొనసాగుతుందన్నారు. నిజ నిర్ధారణ కమిటీలో స్థానికులతో పాటు డీహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు, మాల మహాసభ మల్లెల వెంకట రావు, బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, నీలాంబరం, కాకుమాను రవి, తదితరులు ఉన్నారు.



## మామిడిపాలెం చెరువు వద్ద శ్రమదానం

**పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం**

ఒంగోలు, కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మామిడిపాలెం ఒకటో సమ్మర్ స్టోరేజి ట్యాంకు వద్ద అధికారులు శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగాగంగా చెరువు కట్ట మీద మొలచిన పిచ్చి చెట్లను తొలగించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏక్ దిన్ – ఏక్ గంటా – ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ –1 దగ్గర జంగల్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 అక్టోబర్ 2వరకు జరుపుతామ తెలిపారు. వీటిలో భాగంగా ఈరోజు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా అందరం కలిసి స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదానం చేసినట్లు పేర్కొన్నారు. నగరమేయర్ మాట్లాడుతూ ఈరోజు స్వచ్ఛత హి కార్యక్రమం జరుపుకోవటం మాత్రమే కాకుండా, ప్రజలు అందరు కూడా ప్రతి రోజు వారి ఇంటి నుంచి వచ్చే చెత్తను సానిటరీ వర్కర్స్‌కి మాత్రమే ఇవ్వాలి అని తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ సానిటరీ విభాగంలో మెరుగైన పనితీరు చేసిన సానిటరీ వర్కర్లకు మేయర్, కమీషనర్ వారిని శాలు వాలతో కప్పి సత్కరించారు.కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, సానిటరీ సూపెర్వైజర్లు పిచ్చయ్య, బాబ్జి, శాని టరీ ఇన్స్పెక్టర్ అంజనేయులు, నగరంలోని అన్ని సచివాలయాల సెక్రటరీలు, నగరపాలకసంస్థ సిబ్బంది, యూనియన్ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసిలు పంపిణీ చేసిన మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్



పంగులూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఉన్న వారికి అండగా ఉండడం కోసం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ఎల్ఓసిలను అంద జేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావూరి రమేష్ అన్నారు. గురువారం పంగులూరు గ్రామానికి చెందిన ఇరువురికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎల్ఓసిలను మం జూరు చేశారు. పటాన్ జిలాని కుమార్తె పుట్టిన వెంటనే తీవ్ర అనారోగ్యంకు గురికాగా వారి కుటుంబ సభ్యులు విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా 1,50,000 ఎల్ఓసి వెంటనే అందజేశారు. అదే గ్రామానికి చెందిన మేడూరి చాముండేశ్వరి ప్రమాదంలో మోకాళ్ళకు గాయమై ఆపరేషన్ అవసరమై ఉండగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా రూ.1,25,000ల ఎల్ఓసిని మండల అధ్యక్షులు రావూరి రమేష్ అందజేశారు. వెంటనే స్పందించి వైద్య సహాయానికి సహకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, మండల అధ్యక్షులు రావూరి రమేష్‌లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చిలుకూరి కోటేశ్వరరావు, వీఆర్వో చింపారావు తదితరులు ఉన్నారు.

## సంగీత ప్రపంచానికి బాలు స్ఫూర్తి:డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రముఖ గాయకులు ఎస్పీ బాలసుబ్రమణ్యం జీవితం సంగీత ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని డాక్టర్ మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. గురువారం చీమకుర్తిలో ఎస్పీ బాలు కళాసేవ నేషనల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 5వ వర్ధంతిని ఘనంగా జరిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల ఎస్పీ బాలు, ఘంటసాల విగ్రహాలకు డాక్టర్ మద్దాలి మాధవ రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ కార్యదర్శి సి వి ఎన్ వి ప్రసాద్, ట్రెజరర్ గోనుగుంట సుబ్బారావు, పలువురు కళాకారులు, అభిమానులు, సంగీత ప్రియులు ఎస్పీ బాల సుబ్రమణ్యం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## గొట్లగట్టు ఉచితంగా మినుము విత్తనాలు పంపిణీ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్లగట్టులో రైతులకు అపరాల ఆదర్శ గ్రామ పథకం క్రింద 350 ఎకరాలలో టిబిజి 104 అను మినుము రకం విత్తనాలను రైతులకు ఉచితంగా దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. జి.రమేష్, డా.టి.వెంకటేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ టిబిజి 104 మినుము రకం పంట కాలం 80–85 రోజులుఉంటుందన్నారు. ఎకరాకి 6నుంచి 8 క్వింటాలు దిగుబడి వస్తుందన్నారు. పల్లాకు తెగులుని తట్టు కుంటుంది అని తెలిపారు. మినుము పంట లో తీసుకోవలసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రం , గ్రామ వ్యవసాయ సహాయకులు మని కృష్ణ,మల్టిపుల్ వ్యవసాయ విస్తర్ణ అధికారి రసూల్, ఆయా గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని గాంధీనగర్ సచివాలయం నందు ఏక్ దిన్ ఏ గంట ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జి రాజ్యలక్ష్మి, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కె.గంగాధర్, జి.కోటేశ్వరావు, బి.వెంకాయమ్మ,నాయకులు, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు చీమకుర్తి సి.హెచ్.సిలో ఉచిత వైద్య శిబిరం

చీమకుర్తి, మేజర్‌న్యూస్:పట్టణంలోని సి.హెచ్.సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో 27వ తేది శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 12 విభాగాల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లచే స్వస్త్ వారి స్వస్తిక్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్ పి ఏ ) ప్రోగ్రాం క్రింద ఉచితంగా వైద్యసేవలో అందిస్తారని, ఈ అవకాశాన్ని చీమకుర్తి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సి. హెచ్. సి., సూపరింటెండెంట్ డాక్టర్ ఆరు వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన యువత పేర్లు నమోదు చేసుకోవాలని సి.హెచ్.సి., సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మీనాక్షి దేవిగా అనఘా లక్ష్మీ అమ్మ



అద్దంకి, మేజర్ న్యూస్: దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగం గా పట్టణంలోని ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రంలో నాలుగవ రోజు గురువారం అనఘా లక్ష్మీ అమ్మవారిని మీనాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. లడ్డూలతో పూజ జరిగింది. లలితా సహస్ర నామం, దేవి ఖడ్గమాలా స్తోత్రం, త్రిశతి పారాయణ ముత్తైదవులచే సామూహిక కుంకుమార్చన ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ పర్యవేక్షిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.

## కాత్యాయనిదేవి అలంకరణలో ....



శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం అమ్మవారినీ కాత్యా యనీ దేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు ఎటువంటి సౌకర్యం కలగకుండా పాలకమండలి అధ్యక్షు లు ఊటుకూరి రామకోటేశ్వరరావు, కార్యనిర్వహక అధ్యక్షు లు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్మపల్లి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీని వాసరావు, కోశాధికారి నేరళ్ల శ్రీనివాసరావు, మరియు పాలక వర్గం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## మంత్రిని కలిసిన ప్రసన్నాంజనేయ స్వామి పాలకమండలి సభ్యులు

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు గురువారం చిలకలూరిపేటలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో చుండూరి మురళి సుధాకర్, ఆకుల కోటేశ్వరమ్మ, బత్తుల చంద్రశేఖర్, నూతి లక్ష్మీప్రసాద్, మద్దా సునీత, ఏల్చూరి వెంకటనారాయణమ్మ, ధూళిపాళ్ల వెంకటరత్నం, గొర్రెపాటి పద్మజ, అరబోలు నాగమ్మ, దేవరపల్లి సురేష్ బాబు, కోనకి సుబ్బారావు ఉన్నారు.

## కాత్యాయనిదేవిగా వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం లోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు వల్లూర మ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవ రాత్రులలో భాగంగా వల్లూరమ్మ అమ్మవారు నాల్గవ రోజు కాత్యాయని దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# స్వప్రయోజనాలతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

- అధికారులు పై బెదిరింపులకు పాల్పడుతున్న జగన్‌పై చర్యలు తీసుకోవాలి
- తన దుర్మార్గ పాలనకు బలైన వారికి డిజిటల్ బుక్‌లో ఎందుకుస్థానం లేదో జగన్ చెప్పాలి
- అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడే ధైర్యం లేని జగన్
- పారదర్శకంగా పనిచేస్తున్న వ్యవస్థల్ని బ్లాక్ మెయిల్ చేయడం చట్టరీత్యా నేరం గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: స్వ ప్రయోజనాల కోసం రాష్ట్రంని జగన్ నాశనం చేశాడని, అధికారులపై బెదిరింపులు కు పాల్పడుతున్న జగన్‌పై న్యాయస్థానాలు సుమోటోగా చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సినిమా చూపిస్తానంటూ పరోక్షంగా అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్న జగన్ పై న్యాయస్థానాలు సుమోటోగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా ప్రజలిచ్చిన ఐదేళ్ల కాలాన్ని దుర్వినియోగం చేసిన జగన్ రెడ్డి.. రాష్ట్రాన్ని ప్రజల్ని గాలికి వదిలేసి స్వప్రయోజనాలే లక్ష్యంగా విధ్వంసకర పాలన సాగించాడు. తన అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన పాపానికి వేలమంది దళితులు.. బీసీలు..మైనారిటీలను పొట్టన పెట్టుకున్నాడు. ఇప్పుడు తనను గెలిపించిన పులివెందుల ప్రజల బాగోగులు పట్టించకోకుండా డిజిటల్ బుక్ లు.. యాప్ లు.. పిటిషన్ల పేరుతో ప్యాలెస్ లలో కాలక్షేపం చేస్తున్నాడు. తాను ఆవిష్కరించిన డిజిటల్ బుక్ ద్వారా జగన్ ఏం సందేశం ఇస్తున్నాడో, ఎవరికి సినిమా చూపిస్తాడో సమాధానం చెప్పాలి. రాజ్యాంగానికి లోబడి, సమర్థంగా విధినిర్వహణ చేస్తున్నఅధికారులకా? తప్పుచేసిన వారిని సమగ్ర విచారణతో న్యాయబద్ధంగా శిక్షిస్తున్న ప్రభుత్వానికా? పరోక్షంగా ప్రభుత్వ వ్యవస్థలపై బెదిరింపులకు పాల్పడుతున్నందుకు న్యాయస్థానాలు జగన్ పై సుమోటోగా చర్యలు తీసుకోవాలన్నారు.అసెంబ్లీకి వెళ్లి ప్రజాసమస్యలపై మాట్లాడే ధైర్యం లేని జగన్.. పారదర్శకంగా పనిచేస్తున్న వ్యవస్థల్ని బ్లాక్ మెయిల్ చేయడం చట్టరీత్యా నేరంఅన్నారు. డిజిటల్ బుక్‌లో తన దుర్మార్గాలకు బలైన దళితులు.. బీసీలు..మైనారిటీల వివరాలు ఎందుకు లేవో జగన్ చెప్పాలి. డిజిటల్ బుక్‌లో తన దుర్మార్గపాలనకు బలైన దళితులు, మైనారిటీలు, బీసీలకు ఎందుకు స్థానం లేదో జగన్ చెప్పాలి? డాక్టర్ సధాకర్ మొదలు... కోడికత్తి శ్రీను, డ్రైవర్ సుబ్రహ్మణ్యం. అనితారాణి. దోమతోటి విక్రమ్, వరప్రసాద్.. అబ్దుల్ సలామ్.. హాజీరా.. చిన్నారి మిస్బాలను బలితీసుకున్న వివరాలు ఏ బుక్‌లో భద్రపరిచాడో జగన్ ప్రజలకు చెప్పాలి. అక్రమార్జనే ధ్యేయంగా తాను అమ్మించిన విషపూరిత మద్యం.. కల్తీసారాకు బలైనవారు.. కరోనా సమయంలో ఆక్సిజన్ దొరక్క మరణించిన వేలమంది వివరాలు ఏ బుక్ లో ఉన్నాయో జగన్ చెప్పాలి. అంకెల్లో లెక్కించలేని స్థాయిలో ఐదేళ్లపాటు సాగించిన తన దోపిడీ లెక్కల్ని జగన్ డిజిటల్ బుక్ లో చేరిస్తే ప్రజలు సంతోషిస్తారు. ఐదేళ్ల పాటు తాను సాగించిన అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు గతఎన్నికల్లో జగన్ కు, ఆయన పార్టీకి 3డీలో సూపర్ హిట్ సినిమా చూపించి, 11 స్థానాలతో సముచితంగా గౌరవించిన విషయం జగన్ మర్చిపోతే ఎలా" అని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.

## సీబీజి ప్లాంట్ సందర్శించిన కలెక్టర్



కనిగిరి, మేజర్‌న్యూస్: పిసి పల్లి మండలం, దివాకరపురం గ్రామం వద్ద నిర్మించనున్న సీబీజీ ప్లాంట్ ప్రదేశాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ తో కలిసి సందర్శించి, ప్లాంట్ ప్రతినిధులతో సమావేశమై ప్లాంట్ నిర్మాణ పురోగతిపై వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్లాంట్ నిర్మాణ పురోగతి, ప్లాంట్‌కు కేటాయించిన భూముల వివరాలను ప్లాంట్ స్టేట్ హెడ్ టి.బాబు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటి వరకు ప్లాంటుకు కేటా యించిన భూములలో సాగుకు ఎంత భూమి ఉపయో గపడుతుంది, ఎంత భూమి ఉపయోగపడదో సమగ్రం గా నివేదిక ఇవ్వాలని ప్లాంట్ ప్రతినిధులకు సూచిం చారు. ప్లాంట్ 30 కిలో మీటర్ల రేడియస్‌లో ఎంత ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నదో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. ప్లాంట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్, ప్లాంట్ ప్రతినిధులకు సూచించారు. కలెక్టర్ వెంట కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, ప్లాంట్ సివిల్ హెడ్ వెంకటరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

## బెంగళూరు, కడప హైవే పనులు పరిశీలించిన కలెక్టర్



బెంగుళూరు - కడప - విజయవాడ ఎక్స్ప్రెస్ వే పనులను నిర్దేశించిన సమయంలో త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను, కాంట్రాక్ట్ ప్రతినిధులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్‌గోపాల క్రిష్ణతో కలిసి తాళ్ళూరు వద్ద జరుగుచున్న బికెవి ఎక్స్ప్రెస్ హైవే పనులను పరిశీలించి అధికారులు, సంబంధిత నిర్మాణ ప్రతిని ధుల నుండి వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాళ్ళూరు తహసిల్దార్ కార్యాలయంలో నేషనల్ వే అధికారులు, బికెవి నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులతో సమావేశమై ప్యాకేజీ వారిగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ ఎక్స్ప్రెస్ వే నిర్మాణ పనులు ప్రకాశం జిల్లా పరిధిలో మొత్తం 5 ప్యాకేజీ ల్లో 110 కిలో మీటర్ల మేర పనులు జరుగుచున్నవని, 2026 మే నెలాఖరు నాటికి ఈ పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని నేషనల్ వే పిడి, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకొని నిర్ణీత సమయంలో ఎక్స్ప్రెస్ వే పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నేషనల్ హై వే పిడి శ్రీఅనిల్ కుమార్, ఇంచార్జి ఆర్డీఓ శ్రీమతి కళావతి, రెవెన్యూ, రోడ్డు నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆకట్టుకునే విధంగా ఓ.జి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలను ఆకట్టుకునే విధంగా ఓజి సినిమా ఉందని దర్శన నియోజ కవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. ఓ.జి మూవీ రిలీజ్ సందర్భంగా బుధవారం రాత్రి దర్శి పట్టణంలో శ్రీనివాస థియేటర్‌లో దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్, కుమారుడు అక్షయ్‌లు కుటుంబ సమేతంగా సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవ లోనే కాకుండా తన సహజ శైలిలో సినిమా రంగంలో ప్రజలకు ఒక అద్భుతమైన సినిమాని అందించారు. ఓ.జి సినిమాలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కేరింతల మధ్య డాక్టర్ లక్ష్మీ - లలిత్ సాగర్, కుమారుడు అక్షయ్‌లు సినిమాని తిలకించి ఫ్యాన్సును ఉత్సాహపరిచారు.





## శ్రీను మాస్టర్‌ను సన్మానించిన మాగుంట

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న దోర్నాల పనిచేస్తున్న హిందీ ఉపా ధ్యాయుడు మండ్ల శ్రీనివాసులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొన్న విషయం అందరికీ తెలిసిందే. నిన్న మాగుంట కార్యాలయంలో తెలుగునాడు ఉపాధ్యాయ సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన థాంక్యూ లోకేష్ కార్యక్ర మంకు హాజరైన శ్రీను మాస్టర్ ను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస రెడ్డి మీరు పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం అని మీకు అవార్డు రావడం చాలా ఆనందదాయకం అని శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తగొర్ల వెం కట్రావు, మార్కాపురం, కనిగిరి సంయుక్త శాఖ అధ్య క్షులు రెహమాన్, సహా కార్యదర్శి మందా ప్రసాద్, రవీం ద్ర, శ్రీనివాస రావు, రఘు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా గజవాహన సేవ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలం లోని భూ సమేత భావనారా యణ ఆలయంలో దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గజవాహన సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు వలివేటి రామానుజం, అలహరి మోహన లక్ష్మి నరశింహ చార్యులు ఆధ్వర్యంలో దేవతామూర్తి యొక్క దివ్య రూపాన్ని భక్తులు దర్శించుకునే విధంగా అలకరించి ఏనుగు వాహనంపై ఉంచి ఘనంగా, వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని గజ వాహనంపై అదిరోహించి ఆలయలం నుండి గ్రామ పుర విధుల్లో శోభాయమానంగా ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా భక్తుల స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.





# దర్శి అభివృద్ధికి సహకరించాలి

**హైవే నిర్మాణం పనులతో రైతులకు ఇబ్బంది జరగకుండా చర్యలు తీసుకోవాలి కలెక్టర్‌ను కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దారిలో పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు ముందుకు తీసుకువెళ్లాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొ ట్టిపాటి లక్ష్మి జిల్లా కలెక్టర్ రాజబాబును కోరారు. నూతనంగా కలెక్టర్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు గురువారం తాళ్లూరు ఎంపీపీ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజబాబుని పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ సమస్యలపై డాక్టర్ లక్ష్మీ కలెక్టర్ తో కొద్దిసేపు చర్చించారు. దర్శిలో గతంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు పర్యటన సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణంలో వాటర్ స్కీం ఫిల్టర్ బెడ్ల సమస్య సీఎం తెలియజేయగా వాటర్ స్కీం ఫిల్టర్ బెడ్ల నిర్మాణానికి మూడున్నర కోట్ల నిధులు మంజూరైనట్లు ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మికి తెలిపారు. దీనిపై డాక్టర్ లక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు కి, కలెక్టర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.వెంటనే పనులు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. దర్శి పట్టణంలో ఫిల్టర్ బెడ్లను నిర్మాణం పూర్తి చేస్తే తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందన్నారు. అదేవిధంగా గ్రామాలకు తాగునీరు వెళ్లే ఫిల్టర్ బెడ్ రూమ్ కూడా త్వరలో పూర్తి చేయాలని కలెక్టర్‌ని డాక్టర్ లక్ష్మి విన్నవించారు. తూర్పు వీరాయపాలెం గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చివరిదిశ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. తూర్పు వీరాయ పాలెం గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పట్టాల పంపిణీ, రోడ్డు నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. డిగ్రీ కాలేజీ నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్‌తో చర్చించారు.యోగ డే సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థుల కోరికమేరకు దర్శి ప్రభుత్వ హై స్కూల్ – జూనియర్ కళాశాల లో ఫ్లోరిగ్ సమస్య ని కలెక్ట్ తెలియజేయగ త్వరలో సమస్యను పరిశరించాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంతో కొండ వైపు రోడ్డు పాడైందని వెంటనే తిరిగి నిర్మించాలని డాక్టర్ లక్ష్మి కలెక్టర్‌ను కోరగా హైవే అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు నిర్మించాలని హైవే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రైతులు పంట సాగు కోసం తూముల వద్ద పైపులు పూడి పోయాయని డాక్టర్ లక్ష్మి కోరగా వెంటనే వాటిని కూడా పునర్నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ కాలనీలకు రోడ్ల నిర్మాణం, తదితర సమస్యల గురించి కలెక్టర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. దర్శి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఈవిఎంలకు నిరంతర భద్రత ఉండాలి

**మామిడిపాలెంలో ఈవిఎంల గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గురువారం ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోదాములను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రకాశం జిల్లాకు సంబందించిన ఒంగోలు, ఎస్ఎన్‌పాడు, కొండేపి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి, మొత్తం 8 నియోజకవర్గాలకు సంబందించిన ఈవీఎంలు వివి ప్యాడ్స్, కంట్రోల్ యూనిట్స్, బ్యాలెట్ యూనిట్స్‌లను అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణంగా పరిశీలన చేశారు. అప్రమత్తుంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఆర్ఓ చిన ఓబులేసు కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాసరావు, ఒంగోలు తహసీల్దారు మధుసూదన్ రావు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుండి కోనేటి వెంకటరావు, బీజేపీ తరపున గుర్రం సత్యం, కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్.కె రసూల్, రాజశేఖర్‌రెడ్డి, ఉపేంద్ర, నవీన్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

**– జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. దసరా సెలవుల్లో విద్యార్థులకు గురువారం ఎస్పీ పత్రికా ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రకాశం జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోయాయి. నీటి మట్టం పెరగడం వల్ల అనేక చోట్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు గమనించబడింది. దసరా సెలవుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల శివార్లలో ఉన్న చెరువులు, బావులు, కాలువల్లో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరగొచ్చని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రాణాల పరిరక్షణకే ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ స్పష్టంగా సూచించారు.

## క్విస్ ఫార్మసి కళాశాలలో 'ఫార్మసిస్ట్ డే




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని క్విస్ ఫార్మసి కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ డే ఘనంగా నిర్వహించారు. 'థింక్ హెల్త్ – థింక్ ఫార్మశిస్టు' థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యం గురించి ఆలోచించినప్పుడు ఫార్మసిస్ట్ గుర్తురావాలి అనే ఉద్దేశంతో ఈ థీమ్ ని రూపొందించారు. కార్యక్రామంలో భాగంగా ఫార్మసి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వైద్య రంగంలో ఫార్మసిస్ట్‌లు ఎన్నో సేవలు అందిస్తున్నారని, ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా విభాగం వారు నిర్వహించిన కార్యక్రమంలో ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిషోర్ బాబు, అసోసియేట్ ప్రొఫెసర్ ధనామూర్తి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి కృషితో సీసీ రోడ్ల, కల్వర్టుల, నిర్మాణానికి నిధులు మంజూరు

**రూ.2.57కోట్లు విడుదల చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు**



బాపట్ల, మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో పర్చూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూ. 2.57కోట్లు నిధులు మంజూరయ్యాయి. పర్చూరు నియోజకవర్గంలో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, కల్వర్టుల నిర్మాణానికి కలెక్టర్ & డీపీసీ ఎంఎన్ఆర్ఈజీఎస్ డా.వి.వినోద్‌కుమార్ ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మొత్తం రూ. 2.57కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ పర్చూరు నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పలు గ్రామాలలో గత ఐదేళ్లు రోడ్లు నిర్వహణ లేక కొత్త రోడ్ల నిర్మాణం లేక ప్రజల తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలలో ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

## శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

**శ్రీ కాత్యాయనిదేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు**

**108 పట్టు చీరల అలంకారంతో భక్తులను అనుగ్రహించిన వాసవి అమ్మవారు**





చీమకుర్తి, మేజర్‌న్యూస్:శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి నాలుగవ రోజు గురువారం పార్వతీ దేవి అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు.శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీవాసవి కన్యకా పరమశ్వరి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆద్వర్యంలో 108 పట్టు చీరల అలంకారం భక్తి పారవశ్యం పెల్లుబికింది. మహిళా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పట్టు చీరలు సమర్పించి స్వయంగా అలంకరించడం విశేషంగా నిర్వహించారు. వినూత్నంగా జరిగిన అమ్మవారి పట్టు చీరల అలంకారం చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. శుక్రవారం శ్రీమహాలక్ష్మిదేవి అలంకారం, 5లక్షలతో కరెన్సీ నోట్ల అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని శ్రీమతి శిద్దా లక్ష్మి పద్మావతి తెలిపారు.శిద్దా వెంకటేశ్వర్లు,శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండు రంగారావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు చలువాది బదరీ నారాయణ,కొణిజేటి సువర్ణ, గాదం శెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి,దాట్ల సువర్చల, ఏ.అరుణ, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఇద్దరు బైక్ దొంగలు అరెస్టు

### 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
### మీడియాతో ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు వెల్లడి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసిన ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసిన ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను తెలియజేశారు. తాళ్లూరి గాబ్రియల్ (19) గురువాయపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. బండారు నవీన్ (19) గురువాయపాలెం గ్రామం, నరసరావుపేట పల్నాడు జిల్లా వాసులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. చట్టంతో సంఘర్షణ పడిన బాలుడు ఉన్నట్లు పేర్కొన్నారు. ముగ్గురూ ఒకే ఊరికి చెందినవారు కావడంతో స్నేహితులుగా ఉండి, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని పలు ప్రదేశాలలో నిలిపివున్న ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. బండారు నవీన్, ఒక మైనర్ పై నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 ద్విచక్ర వాహనాల దొంగతనానికి సంబంధించిన కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసును జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు సి.సి.ఎస్ సిఐ జగదీష్, తాలూకా సిఐ టి. విజయకృష్ణ, ఎస్ఐ హరిబాబు, ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి అన్ని కోణాలలో దర్యాప్తు ప్రారంభించారు. గురువారం ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వీరి వద్ద నుండి 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన ఒంగోలు సిసిఎస్ సిఐ జగదీష్, తాలూకా సిఐ టి. విజయకృష్ణ, ఎస్ఐ హరిబాబు, ఒంగోలు సి.సి.ఎస్ సిబ్బంది ఎస్ఐ వి. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కె ఖాజావలి, కానిస్టేబుల్స్ కె. రవి, సిహెచ్ అంజిబాబు, పి. రఘులను ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## కలెక్టరేట్‌లో శాశ్వత కమాండ్ కంట్రోల్ కేంద్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆదేశాలతో ప్రకాశం భవనంలో జిల్లావ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించిన సేవలను ప్రత్యేక్షం గా పర్యవేక్షించేలా కలెక్టరేట్‌లో శాశ్వత ప్రాతిపదికన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.పనితీరును జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి టి.రవి, కోఆర్డినేషన్ సూపరిడెంట్ సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కొత్తపట్నం హైస్కూల్లో 'స్వచ్ఛతాహి సేవ'



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత భారత్ మిషన్ కింద స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కొత్తపట్నం కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జి. విక్రం తెలిపారు. శుక్రవారం కొత్తపట్నం హైస్కూల్ నందు కెనరా బ్యాంక్ సిబ్బందిచే పరిసరాలను పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ మేనేజర్ జి. విక్రం మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని అందులో భాగంగా కెనరా బ్యాంక్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ మేనేజర్లు అనిల్, జి.ప్రసన్నకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ వెస్లీజాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# "ఎన్ క్యాప్" నిధులతో ఒంగోలుకు కొత్త కళ

### రూ.4.10కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పరుగు - ఆరు పనులకు గాను రెండు పనులు దాదాపు పూర్తి
### త్వరలోనే మిగిలిన పనులు కూడా పూర్తి చేసేలా ప్రణాళికలు

ఒంగోలు, కార్పొరేషన్: నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్ క్యాప్) నిధులతో ఒంగోలులో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం కింద 2024-25 సంవత్సరానికి గాను ఒంగోలు నగరానికి రూ.4.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఈనిధులు నాలుగు విడతలుగా కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా ఒంగోలు నగరంలో ఆరు పనులు చేపట్టారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు నగరానికి కొత్త హంగులు అద్దేలా కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని నగరంలోని భాగ్యనగర్ నాలుగోలైన్‌లో రోడ్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీంతో ఆప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుంతులు, గుంతలుగా, అతుకుల బొంతగా ఉన్న ఈరోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా జరిగాయి.

**భాగ్యనగర్ నాలుగోలైన్ మొదలు**

సగ భాగం మేరకు సుమారు 40 అడుగుల మేర ఈ రోడ్డును విస్తరించారు. గతంలో ఉన్న రోడ్డును సుందరంగా తయారు చేశారు. దాదాపు రూ.2కోట్ల మేర నిధులను ఇందుకోసం వెచ్చించారు. ఈ రోడ్డు నిర్మాణంతో ఆప్రాంతం రూపు రేఖలు మారిపోయాయి. ఎప్పుడు గుంతలుగా ఉండే రోడ్డు కాస్త అద్దంలా మెరిసేలా రూపాంతరం చెందడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో వర్షం పడినా నీరు నిలిచి రోడ్డు మీద నడిచేందుకు పాదచారులు, వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ సమస్య శాశ్వతంగా తీరింది. భాగ్యనగర్ నాలుగోలైన్ మొదలు మామిడిపాలెం సమ్మర్ స్టోరేజి ట్యాంకు వరకు రోడ్డును దాదాపు 40 అడుగుల మేర విస్తరించాలని ప్రతిపాదలు ఉన్నప్పటికి నిధుల లభ్యత మేరకు 50శాతం రోడ్డును మాత్రమే ప్రస్తుతానికి నిర్మించారు. మిగిలిన రోడ్డు పనులు కూడా చేయాలనే ప్రతిపాదన ఉందని ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు. అదే క్రమంలో ఎన్ క్యాప్ నిధులతో మరో ఐదు పనులను కూడా అధికారులు చేపట్టారు. అందులో ప్రధానంగా మంగమూరు రోడ్డు బైపాస్‌లోని సబ్ స్టేషన్ నుంచి మామిడిపాలెం జంక్షన్ వరకు డివైడర్ నిర్మాణం మధ్యలో గ్రీనరి అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందు కోసం రూ. 75లక్షలు వెచ్చించారు. రోడ్డు మధ్యలో సెంటర్ డివైడర్ నిర్మాణం, గ్రీనరి అభివృద్ధి పనులు దాదాపు 95శాతం పూర్తి అయ్యాయి. కిమ్స్ హాస్పటల్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద గ్రీనరి ఏర్పాటు చేసి ఐలాండ్ నిర్మించాలని ప్రతిపాదలను సిద్ధం చేసి పనులు ప్రారంభించారు. ఈపనులు కూడా 50శాతం పూర్తి అయ్యాయి. ఇందు కోసం రూ.30లక్షలు కేటాయించారు. రామ్‌నగర్ గ్రీన్ బెల్ట్ ఏరియాలో గ్రీనరి ఏర్పాటు చేసి పార్కు నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదలను ఎప్పటి నుంచో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు ఆపనులు కూడా చేపట్టారు. ఇందుకోసం రూ.60లక్షలు నిధులు కేటాయించారు. పనులు కూడా జరుగుతున్నాయి. మరో వైపు సంఘమిత్ర హాస్పటల్ బైపాస్ జంక్షన్ నుంచి నగరంలోని నెల్లూరు బ్టం బస్టాండ్ వరకు సెంట్రల్ డివైడర్‌లో యర్రమట్టి పోసి మొక్కలు పెంచేందుకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం రూ. 20లక్షలు నిధులు వెచ్చించారు. దిబ్బల రోడ్డులోని డిజెఆర్ పార్కులో క్రీడా పరికరాలు, మొక్కలు పెంచేందుకు రూ.25 లక్షలు కేటాయించారు. మొత్తంగా రూ.4.10 కోట్ల విలువైన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కూడా వెంటనే వచ్చే అవకాశం ఉండటంతో కాంట్రాక్టర్లు కూడా ఈపనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆరు పనుల్లో కీలకమైన భాగ్యనగర్ నాలుగోలైన్‌లో రోడ్డు పని, మంగమూరు రోడ్డులో సెంట్రల్ డివైడర్, గ్రీనరి పనులు 95శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన నాలుగు పనులు 50శాతం మేర పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిని కూడా మరో నెల రోజుల్లోనే పూర్తి చేస్తామని కార్పొరేషన్ ఇంజనీర్ యేసయ్య సూర్య ప్రతినిధికి తెలిపారు. మొత్తంగా కార్పొరేషన్ అధికారులు ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎన్ క్యాప్ పనులు వేగంగా జరుగుతుండటం పట్ల నగర పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్ క్యాప్) నిధులు ద్వారా చేపట్టే పనులు నగరంలో వాయి కాలుష్యం, వాహన కాలుష్యం తగ్గించేందుకు ఉపయోగపడతాయని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. ఈ నిధులు ద్వారా నగరంలోని కీలక ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కార్పొరేషన్ అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

## నవదిన వేడుకల్లో 'తల్లిదండ్రులను గౌరవించటం'పై ఫాదర్ షడ్రిక్ బోధన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గురువారం సెయింట్ థెరీసా చర్చి నవదిన వేడుకల్లో బోధనలు భక్తులను ఆలోచింప చేస్తున్నాయి. గురువారం 'తల్లిదండ్రులను గౌరవించడం' అనే అంశంపై ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ షడ్రిక్ మాట్లాడుతూ పిల్లలను కనిపించి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులు చేసిన తల్లిదండ్రులను నేటి సమాజంలో వారి పిల్లలు వారి బాధ్యత మరిచి తల్లిదండ్రుల పట్ల అమర్యాదుగా మరియు కఠినంగా ప్రవర్తించుచున్నారు అలా ఉండకుండా మంచి బిడ్డలుగా జీవించాలని అందుకు ఏసుక్రీస్తు బోధనలను మన జీవితంలో పాటించటం వలన మంచి బిడ్డలుగా సమాజంతో కీర్తింపబడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్, సహాయకఫాదర్ హృదయ రాజు, ఉపదేశి రాయప్ప కొనియాడారు. మహేంద్రనగర్ సంఘ పెద్దలు కే.జోసఫ్ పాల్గొన్నారు. అనంతరం దివ్యబలి పూజ సమర్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.






## హెల్త్ రికార్డులు ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

### - జీజీహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డిజిటల్ హెల్త్ రికార్డ్‌లు వైద్య ఆరోగ్య సిబ్బందికి మాత్రమే కాకుండా పేషెంట్లకు ఎంతో మేలు చేస్తాయని, ఈ మేరకు హెల్త్ రికార్డ్‌లు ఆన్లైన్ చేయడంలో అందరూ నిష్ణాతులు కావాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా. ఎస్. మాణిక్యరావు పిలుపునిచ్చారు. అయుష్మాన్ భారత్, ఏబిడిఎం హెల్త్ రికార్డ్ ఈ హాస్పిటల్‌లో భాగంగా వైద్యులకు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణా శిబిరాన్ని ఆయన గురువారం జిజిహెచ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భగా అయిష్మాన్ భారత్ ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని, ఎక్కడికైనా వెళ్లి పేషంట్ వైద్యం పొందేందుకు అవకాశం వుంటుంది అని అన్నారు. ఏబిడిఎం నోడల్ అధికారి డా. ఉదయ భాస్కర్ అధ్యక్షత వహించగా, స్టేట్ నోడల్ అధికారి సుశీల రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. అడ్మినిస్ట్రేటర్ డా. అద్ధయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతేక శ్రద్ధ తీసుకొని డిజిటల్ హెల్త్ కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దీనిని అందరూ గమనం లోకి తీసుకుని సంకేత నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరిండెంట్ డా. తిరుపతి రెడ్డి, డా. చెంచయ్య, రోల్ ఔట్ మానేజర్ సాయి, హెచ్‌వోడిలు డా. ప్రభాకర్, డా. సంధ్యా, డా. గోపి కృష్ణ, తదితరుల పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం అందరి బాధ్యత: డాక్టర్ ధీరేంద్ర



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యాన్ని నిర్లక్షం చేస్తే ఆ ప్రభావం కుటుంబంపై పడుతుందని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్య భద్రత పట్ల బాధ్యతగా ఉండాలని ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ధీరేంద్ర పిలుపు ఇచ్చారు. నారీ సశక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బింగిన పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డా ధీరేంద్ర మహిళలకు ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. మహిళా ఆరోగ్యం ఇంటికి మహా భాగ్యం అని గ్రామీణ ప్రాంతాల్లో ఇరవై నాలుగు గంటలు అందుబాలో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు సన్నెబోయిన మాలకొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందు బాటులో ఉంచిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వారి వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలని అందరి ఆరోగ్యం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ తెలు గుదేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు సన్నే బోయిన మాలకొండయ్య నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, ఉపాధ్యక్షులు నూకసాని సుధాకర్ పోలింగ్ బూత్ కమిటీ కన్వీనర్ నూకసాని శివ కోటయ్య, వెంకటేశ్వర్లు, మాధవరావు పాల్గొన్నారు.



## బెల్లంకొండ సాయిబాబు జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ జనసేన ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులుగా ముత్తుమల కృష్ణ కిషోర్ రెడ్డి, ప్రకాశం జిల్లా జనరల్ సెక్రెటరీ జేవీ నారాయణ, డాక్టర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కటిక యోగానంద, కిషోర్ చిన్న పిల్లల ఆసుపత్రి డాక్టర్ బిజెపి టౌన్ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్, జిల్లా కార్యదర్శి జనసేన లంక నరసింహ రావు, కాల్వ బాల్ రంగయ్య గజ్జలకొండ నారాయణ, అడ్వకేట్ మల్లికార్జున్, కంభం మండల జనసేనప్రధాన కార్యదర్శి లోకేష్, కంభం మండల నాయకులు పోలు రంగనాయకులు, రాచర్ల మండల అధ్యక్షుడు అలిశెట్టి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త, జనసేన నాయకులు వులాపు శంకర్ నాయుడు, పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ పైనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు స్వామి వారి కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది. కార్య నిర్వహణ అధికారి మద్దినేని శ్రీనివాసరావు పలక మండల చైర్మన్ గుంజి శ్రీనివాసరావు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మరపగుంట్ల పంచాయతీలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తుల భాగస్వామ్యంతో భారీ ఎత్తున మరపగుంట్ల పంచాయతీలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి సచివాలయ, గ్రామ పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర రెడ్డి, వెలిగండ్ల మాజీ సర్పంచ్ చౌడారెడ్డి, మండల కో-ఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బర్లి పొగాకు రబీ నుండి సాగు చేయరాదు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొగాకు రైతులురబీ సీజన్ నుండి నల్ల బర్లీ పొగాకు సాగు చేయుట నిషేధింపబడిందని మండల వ్యవసాయ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ విషయానికి సంబంధించి రైతులకు అవగాహన కల్పించడానికి మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీమ్ ఉంటుందని తెలిపారు. ఈ టీంకు మండల తహసిల్దార్ చైర్మన్, మండల వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మండల వైద్యాధికారి మెంబర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా నల్ల బర్లీ పొగాకు, నర్సరీలు పెంచిన, సాగు చేసిన మండల టాస్కోర్స్ టీంకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామ పొగాకు రైతులకు కరపత్రాలు పంచి పొగాకు పంటను తగ్గించుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని అవగాహన కల్పించినట్లు యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా 'స్వచ్ఛత హి సేవా'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమంలో భాగంగా, గురువారం తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమం జరిగింది. మండల అభివృద్ధి అధికారిణి (ఎంపీడీఓ) ఓ.అన్నమ్మ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఓ. అన్నమ్మ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైనసమాజంసాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ బుర్రి చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరెడ్డి,పంచాయితీ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్, కార్యాలయ సిబ్బంది అనిల్, ఉదయ్, టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, గోసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ఎన్డీఏ కూటమి ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యసంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎన్డీఏ కూటమి నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవే శపెట్టిన స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్ అధ్వర్యం లో వైద్యబృందం పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ మహేష్,మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లసత్యం,సర్పంచ్ శ్రీరాం పద్మావతి, పిఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, వార్డు మెంబర్ టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, నాయకులు యన్.సి.మాలకొం డయ్య, ఏ.రామకృష్ణంరాజు, బత్తుల వెంకటాద్రి, పోకల మాల్యాద్రి, జె.లక్ష్మీదేవి, రేనాటి వెంకటే శ్వర్లు, తోట శ్రీరాములు, బి.వెంకటరామయ్య, వి.వెంకటనారాయణ, కోటగిరి ప్రసాద్, మహబూబ్ బాషా, వైద్యసిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## కాత్యాయనీదేవి అలంకరణలో అమ్మవారు

దొనకొండ, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాల్లో భాగంగా ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరి దేవి నాల్గవ రోజు కాత్యాయని అమ్మవారుగా దర్శనమిచ్చారు. పూజారి మణి బాబు శర్మ అమ్మవారికి గణపతి పూజ, అభిషేకాలు కాత్యాయని అష్టోత్తర శతనామావళి శ్రీ చక్రార్చన సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకి ప్రత్యేక అలంకరణ చేశారు. తదనంతరం విశేష మహా నైవేద్యాలతో మంగళహారతి నిర్వహించారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఐదవ రోజు ధనలక్ష్మి దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు అర్చకులు మని బాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలు దొండపాడు గ్రామ వాస్తవ్యులు విరిగిన బోయిన పాపారాయుడు ఆదిలక్ష్మి దంపతులు అమ్మవారికి చీర సరే సమర్పించి అల్పాహారం ఏర్పాటు చేశారు.




## స్వచ్ఛ నారీ సశక్తి పరివార అభయాన్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పిహెచ్‌సి కొణిజేడు పరిధిలోని యం.నిడమలూరు గ్రామంలో స్వచ్ఛ నారీ సశక్తి పరివార అభయాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.దివ్యశ్రీ, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్ ఈ శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కటారి కోటయ్య, ఐటీడీపి శ్రీనివాస్, మండల కార్యదర్శి తాటికొండ సాయి, గ్రామ ప్రధాన కార్యదర్శి పేరా బత్తిన రంగారావు, గ్రామ పెద్దలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం జగనన్న కాలనీలో విషాదం





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి చలివేంద్రం జగనన్న కాలనీలో నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గంగుల నాగరాజు ప్రమీల దంపతులుకు అఖిల్ నిఖిల్‌తో పాటు చైతన్య అనే పాప కలదు. అఖిల్ నిఖిల్ ఇరువురు కవల పిల్లలు. దసరా సెలవులు కోసం దర్శిలోనే అమ్మమ్మ పెదకోటమ్మ వద్దకు విజయవాడ నుండి బుధవారం సాయంత్రం చలివేంద్రం జగనన్నకాలనీకి వచ్చారు. ఉదయాన్నే ఆడుకుంటూ పచ్చల చిన్న అనే యువకుడుతో కలిసి అఖిల్ నిఖిల్ నీటి కుంట వద్దకు చేరుకున్నారు. ముగ్గురు కుంటలోకి దిగడంతో అఖిల్ నిఖిల్ చిన్న మునిగిపోయారు. చిన్న అనే యువకుడు ఈత రావడంతో ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నాడు తరువాత పరిగెత్తుకుంటూ గ్రామంలోకి వచ్చి బంధువులకు తెలపడంతో ఇరువురి చిన్నారులు తీసుకొని దర్శి ప్రభుత్వ వై ద్య శాలకు తరలించారు. చిన్నారులను బ్రతికించడం కోసం డాక్టర్లు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు కానీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చిన్నారులు ఇద్దరు మృతి చెందారు. ఇరువురు చిన్నారులు మృతి చెందడంతో దర్శి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణమంతా బంధువుల ఆర్తనాదాలు రోదనలతో మిన్నంటాయి. దర్శి ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలను తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## ఎంపీడీఓగా అన్నమ్మ బాధ్యతలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్ ఎంపీడీవోగా ఒంగోలు అన్నమ్మ బాధ్యతలు చేపట్టారు. వెలిగండ్ల డిప్యూటీ ఎంపీడీవోగా చేస్తూ పదోన్నతి పొంది తర్లుపాడు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.


సూర్య కు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో,
అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా
అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి,
నేటిదినపత్రిక సూర్య
దినపత్రిక 19వ వార్షికోత్సవం
సందర్భంగా యాజమాన్యానికి,
సిబ్బందికి, జర్నలిస్టు మిత్రులకు
శుభాభినందనలు...
శ్రీ గూడూరి ఎరిక్షన్‌బాబు గారు
యర్రగొండపాలెం నియోజకవర్గ
తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి
యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ
మరియు ఎరిక్షన్‌బాబు అభిమానులు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీవో రామలక్ష్మి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణా నదికి ఏ క్షణమైనా వరద ముంపు ఏర్పడవచ్చునని, అందుకు తగిన విధంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె ఆర్డీవో ఎన్ రామలక్ష్మి తెలిపారు.గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలు టీఎం రావు హై స్కూలు,విశ్వశాంతి హై స్కూళ్లను రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో అత్యధిక వర్షపాతం కారణంగా వరద ముంపు పొంచి ఉన్నదని అధికారులు విధులు పట్ల అలసత్వం వహించరాదని అన్నారు.స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా గుర్తించి అక్కడ కనీస వసతులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.వరద డ్యూటీలలో భాగంగా ఆయా సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న అధికారులను ఆయా విధులు పట్ల చర్చించారు.తదనంతరం పెదలంక, పెసర్లంక,చింతమోటు పంచాయతీల యందు రీ-హ్యాబిటేషన్ సెంటర్స్ ను గుర్తించారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న వీఆర్వో లు ఎన్ లక్ష్మి, చిట్టిబాబు,జకరయ్య లతో,సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని,విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.విధుల్లో భాగంగా బాలింతల మహిళలను, చిన్నపిల్లలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.వారి వెంట భట్టిప్రోలు తహసిల్దార్ మేకా శ్రీనివాసరావు,ఆర్ ఐ పి.శివరామకృష్ణ,వీ ఆర్వో పుల్లయ్య తదితరులు ఉన్నారు.



## ఘనంగా పండిట్ దీన దయాల్ జయంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.జె.వి.నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అప్పిశెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు పిడతల రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ముప్పూరి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాసులు టౌన్ జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు జనార్దన్ కొప్పురప్పు నరసింహులు, బిజెపి నాయకులతో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించడం జరిగింది. ఆ మహనీయుని స్మరించుకుని ఆయన స్ఫూర్తితో బిజెపి నాయకులు ఎంతో సేవాభావం కలిగిఉండాలని జిల్లా ప్రధాన కార్యదర్శి డా.జెవి నారాయణ కోరారు. పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ భారత ప్రతి పేదవారికి తిండి, బట్టలు, వసతి గృహం చదువు అందాలనే నినాదంతో భారతీయ జనతా పార్టీని ముందుకు నడిపిన గొప్ప మహానుభావులు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**సూపర్వైజర్ అమృతవాణి**

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. గురువారం పెరవలి 2వ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలలో భాగంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా లేకపోతే అనేక రకాల అంటూ వ్యాధులు సోకి తినే ఆహారం వంట పట్టక పిల్లల శారీరక,మానసిక ఎదుగుదల ఆగిపోతుందని అన్నారు. కనుక వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరం అన్నారు.పిల్లలకు చిరుధాన్యాల తో కూడిన ఆహారం అందించాలన్నారు.పిల్లల చేతులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ప్రతి ఇంట్లోనూ,అంగన్వాడీ కేంద్రాలలో సురక్షితమైన త్రాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మి,మాణిక్యం, పద్మ,మరియమ్మ, హెల్పర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంతో మెరుగైన సమాజం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మహిళలు ఆరోగ్యంగా ఉంటే యావత్ సమాజం ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉంటుందని భట్టిప్రోలు మండలం గోరిగపూడి గ్రామ సర్పంచ్ గరిగపాటి మల్లికావెంకటేశ్వర రావు అన్నారు. గురువారం గొరిగపూడి గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన,ఉచిత చికిత్సా కార్యక్రమం నిర్వహించారు.తొలుత ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మల్లికా వెంకటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా పి హెచ్ సి వైద్యులు జి.అబ్రహం లింకన్ మాట్లాడుతూ బిడ్డలకు తల్లి పాలతో నే ఆరోగ్యవంతమైన భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు.మంచి ఆరోగ్యవంతమైన గ్రామం గా పేరు పొందాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తి గత శుభ్రత,ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఈ శిబిరం లో పలువురు బాలింతలు,గర్భిణీ స్త్రీలతో పాటు షుమారు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు ఇచ్చి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి శ్రీనివాస రావు,అంగన్వాడి కార్యకర్తలు నళిని, కృష్ణ కుమారి, భూదేవి,ఆరోగ్య సిబ్బంది స్వాతి నాగ రాజ కుమారి,మాధవి,ద్వారకా పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన మహిళలతోనే మెరుగైన సమాజం

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆరోగ్యకరమైన మహిళలతోనే మెరుగైన సమాజం సాధ్యమని మోర్ల వారిపాలెం సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్ అన్నారు. గురువారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడుతూ ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆమె కుటుంబంతో పాటు సమాజం మొత్తం ఆరోగ్యవంతంగా ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజుకు చేరిన సాయిబాబా ఆరాధన ఉత్సవాలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో బాబా వారి 107 వ ఆరాధనోత్సవాలలో భాగంగా ఈరోజు నాల్గవ రోజైన గురువారం బాబా వారికి కలసాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేక పూజ కార్యక్రమాల్లో దంపతులు చెన్నగిరి పాపారావు..శారదదేవి,శిరం శ్రీనివాసు..మాధురి దేవి,కవుతరపు చంద్రశేఖర శర్మ..జయలక్ష్మి, పంచుమర్తి శ్రీనివాసరావు..వెంకట పద్మావతి,పాలకుర్తి రామకృష్ణ..నిర్మలాదేవి,ప్రవీణ్ రాజు.. సుధా రాణి దంపతులు పూజలు నిర్వహించారు. మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ భక్తులచే పూజలు జరిపించారు.రాత్రి గం 7లకు తూనుగుంట్ల చాముండేశ్వరి కోట సంధ్యారాణిల ఆధ్వర్యంలో దాస సాహిత్య ప్రాజెక్ట్ శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారిచే భజన మరియు కోలాట కార్యక్రమాలు జరి గాయి. అనంతరం బూర్ల అరుణ కుమారి ఆధ్వర్యంలో మాత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ బాలబాలికలచే కోలాటం ప్రదర్శి ంచారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన అధ్యక్షు లు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివ రావు, కోశాధికారి బూరెల కిరణ్ కుమార్,బట్టు రమేష్ బాబు,చెన్నగిరి పాపారావు,పంచుమర్తి వెంకట పద్మావతి మరి యు దేవస్థాన కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## స్వచ్ఛ తాహి సేవలో పురపాలక కమిషనర్

అద్దంకి, మేజర్‌న్యూస్: స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించడం ద్వారా సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించొచ్చని పురపాలక కమిషనర్ రవీంద్ర అన్నారు. స్థానిక కోర్టు భవనముల సముదాయం వద్ద శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. పురపాలక పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా రిసోర్సు పర్సన్లు, స్వచ్ఛ ఆంధ్రకార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. కోర్టు, రెవిన్యూ, మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణాల్లో చెత్తను ఊడ్చి, చిల్లచెట్లను తొలగించి. శుభ్రం చేశారు. అనంతరం అవసరమైన చోట మొక్కలు నాటారు.



## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కోత్తపాలెం నందు ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబంకై స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, గర్భిణీలకు యాంటినేటల్ చెకప్, రక్తపోటు, షుగర్, కంటి, రక్తహీనత (అనీమియా), క్షయ వ్యాధి, సికిల్ సెల్, అనీమియా పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సాయి శ్రీ చరణ్ తెలిపారు.అదేవిధంగా మహిళలకు నోటి, స్తన, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు.మహిళలకు పోషకాహారం ప్రోత్సాహం, ఋతుక్రమ పరిశుభ్రత, స్థానిక ఆహార పదార్థాల వినియోగం, ఊబకాయం తగ్గింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించునున్నట్లు సాయి శ్రీ చరణ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోది బ్రమ్మనంద రెడ్డి,డాక్టర్లు పి.సాయి శ్రీ చరణ్,వై.భవానీ,సి.హెచ్.ఓ ఝాన్సీ రాణి, పిహెచ్ఎన్ కే.స్వర్ణలత, హెచ్ యు ఉల్లారాణి, హెచ్ఎస్ చిరంజీవి, హెల్త అసిస్టెంట్ ఎన్.మురళి, 104 డిఈఓ పొదిలి రాఘవ, ఎఎన్ఎమ్‌లు సిహెచ్ సువర్ణలత, కోటేశ్వరి, సుమలత, ఎమ్.ఎల్.హెచ్.ఓ.లు పి.షకీలా, రమాదేవి, వసుధ, ప్రశాంతి, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## గాయత్రీదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో నాలుగ వరోజు గురువారం త్రిముఖదుర్గాదేవిని అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వర స్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు అధ్వర్యంలో దేవస్థానం అర్చకులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు త్రిముఖదుర్గాదేవిని గాయత్రీదేవిగా అలంకరణ చేసి వివిధ హోమాపూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు, పలువురు ఉభయదాతలు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దసరా ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.

## యడవల్లి, గంటవాని పల్లెలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవాని పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగులో ఉన్న మిరప మరియు పత్తి పంటలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా అవుట్ రీచ్ గురించి రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌వి కృష్ణవేణి, ఏపీ సి.ఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అల్లూరిరావు సేవలు మరువలేనివి: సిపిఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఇందిరా కాలనీ ఏర్పాటులో కామ్రేడ్ అల్లూరిరావు సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబు అన్నారు. సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగా స్థానిక ఇందిరా కాలనీలోని కామ్రేడ్ పసుపులేటి అల్లూరు స్థూపం వద్ద సిపిఐ పతాకావిష్కరణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీవాసులకి పేద బలహీనవర్గాల ప్రజలకి ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇందిరా కాలనీ ని ఏర్పాటు చేశారన్నారు.అలాగే విశాఖ ఉక్కు సాధనకై పోరాటాలు చేశారన్నారు. కనిగిరి ప్రాంతంలో విద్యార్థులు యువకులకు అలాగే వీధి వ్యాపారులకు తోపుడుబండ్ల సంఘం అలాగే ముఠా కార్మిక సంఘం అనేక సంఘాలు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతి కోసం పనిచేశారన్నారు.వెలుగొండ ప్రాజెక్టు సాధనలో కనిగిరి ప్రాంత ప్రజానీకాన్ని కూడగట్టి ఉద్యమాలు చేశారన్నారు . సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తి



చేసుకుకుని స్వాతంత్ర పోరాటంలో పాల్గొని నిర్బంధాన్ని ఎదుర్కొన్న పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ నేటికీ కూడు గూడు గుడ్డ కోసం ఎదురు చూడవలసిన పరిస్థితిలో ఉన్నా యంటే ఇది పాలకుల వైఫల్యం అన్నారు.అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్ మండల కార్యదర్శి జిపి రామా రావు, సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ ఇష్రాక్, ఏఐవైఎఫ్ నాయకులు , యువ న్యాయవాది సయ్యద్ షాహిద్, పుట్ట సుబ్బారావు, వెట్టర్ల మీరవలి, ఏఐటీయూసీ కాసిం పీరా, జిలాని మున్సిపల్ నాయ కులు ఖాదర్ వలీ అశోక్, పసుపులేటి శ్రీను పసు పులేటి అరుణోదర్ పసుపులేటి సుబ్బారావు, దీప క్రాంతి అంజమ్మ గౌస్ బి, వై.ప్రభాకర్, ఇందిరా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## సమతుల్య ఆహారం ఆరోగ్యానికి శ్రేయస్కరం

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని బల్లిపల్లి సచివాలయంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం- 20 25 మరియు స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి మాట్లాడుతూ సమతుల్య ఆహారం అంటే పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు,ప్రోటీన్లు, తక్కువ కొవ్వు, పాలు, చేపలు, లీన్ మాంసం, బీన్స్ ఎక్కువగాను ,చక్కెర ,నూనె, ఉప్పును తగ్గించి తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, స్థూలకాయం వల్ల వచ్చే ప్రమాదాలను నివారించవచ్చునని తెలియజేశారు. వైద్య సిబ్బంది సచివాలయంలో మహిళలకు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ,క్యాన్సర్ పరీక్షలు చేసి క్యాన్సర్ పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇండ్ల ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బి .మల్లికార్జున,గ్రామ టిడిపి అధ్యక్షు లు గురుస్వామిరెడ్డి,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొండలరావు,సి హెచ్ ఓ నాగ మునెమ్మ, డీలర్ జగన్ మోహన్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు షర్మిల, సుజాత, భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## గుడిపాడు సచివాలయంలో మెగా వైద్యశిబిరం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల అనుసరించి సంతనూతలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణలో సంతనూతలపాడు మండలంలోని పి. గుడిపాడు సచివాలయంలో గురువారం జరిగిన మెగా వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. సుధామణి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 153 మంది రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షుగర్, బిపి, క్యాన్సర్, డెంగ్యూ, మలేరియా పరీక్షలను ప్రజలకు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని మెడికల్ ఆఫీసర్ సుధామణి కోరారు. ఈ సందర్భంగా పరివార్ అభియాన్ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. తదుపరి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పై ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక పదార్థాలతో కూడిన స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ. సిహెచ్. మాధవరావు, పీహెచ్ఎన్. ఎం.వీరమ్మ, సచివాలయం కార్యదర్శి జ్యోతి, ఐసిడిఎస్. సూపర్వైజర్ సావిత్రి, వైద్య ఆరోగ్య సిబ్బంది అంజనీ దేవి, శ్రుతలేఖ, కృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయనిదేవిగా కామాక్షి అమ్మవారు దర్శనం



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్విత శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవ స్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో నాలుగవరోజు గురువారం కామాక్షి అమ్మవారిని కాత్యాయనిదేవిగా అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపర శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదాతలచే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం కాత్యాయనిదేవీ అలంకరణలో ఉన్న అమ్మవారికి పూజలుచేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజనలు భక్తిపాటలతో పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సేంద్రియ ఎరువులను వినియోగించాలి

భట్టిప్రోలు, మేజర్ న్యూస్: రసాయనకి ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల పట్ల రైతులు మక్కువ చూపాలని జిల్లా వనరుల కేంద్రం ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ హుస్సేన్ అన్నారు.భట్టిప్రోలు మండలంలోని అద్దె పల్లి గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయ



వనరుల కేంద్రంను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ప్రాజెక్ట్ మేనేజర్ అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం నుండి వ్యవసాయ పైరులపై వినియోగించడానికి కషాయాలు మరియు ఇతర సేంద్రియ వ్యవసాయ వనరులను పొందవచ్చని తెలిపారు. తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వార విష రహిత ఉత్పత్తులను అందించవలసిన బాధ్యత ఏర్పడినదని తెలిపారు.రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ, పచ్చిరొట్ట ఎరువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి,మండల ట్రైనర్ ఎన్ ప్రకాష్,ఎన్ పి ఎం షాపు యజమాని రైతులు పాల్గొన్నారు.



## దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులోని గంగా పార్వతీ సమేత త్రిపురాంతక స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న పార్వతి అమ్మవారికి ఈనెల 24న నుండి ఘనంగా దేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు జరుగుచున్నవి. ఎండోమెంట్, దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అక్టోబర్ రెండో తేదీ వరకు ఈ వేడుకలు జరగనున్నవి. రెండో రోజున గురువారం గాయత్రీ దేవి అవతారంలో పార్వతి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ శిఖాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆనాల శ్రీనివాసరావు, గడ్డం శ్రీ లక్ష్మి, మద్దిరాల అంజమ్మ, నీలం చిన్న, సన్నమూరి వెంకటసుశీల, పాలేటి పద్మ, గుంటూరు రంగనాయకులు ఈ వేడుకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని లైటింగులతో తీర్చిదిద్దారు. ఉభయ దాతలుగా నీలం చిన్న, గడ్డం ఏడుకొండలు, ఆనాల శ్రీనివాసరావు దంపతులు పూజల్లో కూర్చున్నారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు.

## గాన గంధర్వుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యంకు నివాళి

బాపట్ల, మేజర్‌న్యూస్: గానగంధర్వుడు ఎస్.పి.బాలసుబ్రహ్మ ణ్యం 5వ వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడా రన్నారు. పూర్తి పేరు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం అని ఆయన్ని ఎస్పీబీ అని అభిమానులు ఆయనను ముద్దుగా బాలు అని పిలుస్తారన్నారు. ముఖ్యంగా ఏక్ దుజే కే లియే, చిత్రానికి ఆయన ఉత్తమ పురుష నేపథ్య గాయకుడిగా జాతీయ అవార్డు కూడా అందుకున్నారు. ఆయన 40,000 కంటే ఎక్కువ పాటలు పాడారు. అతను కేంద్ర ప్రభుత్వం నుంచి 2001 లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2011లో పద్మభూషణ్ పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పట్టన్ రాజేష్ నక్క ప్రకాష్, గవిని ప్రసాద్, కర్నేటి ఏడు కొండలు, నర్రా కొండలు, అనిల్, దయరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు సురేష్ జన్మదిన వేడుకలు

కర్లపాలెం, మేజర్‌మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలోని బాబూజి యనాది కాలనీలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణపవరం గ్రామంలో



బాబూజీ యానాది కాలనీ వాసులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి , కర్లపాలెం మండల అధ్యక్షులు మార్కెట్ యార్డు డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ ,బాపట్ల మండల అధ్యక్షులు దాసరి ఏసు బాబు , టీడీపీ పార్టీ కర్లపాలెం మండలం మహిళ అధ్యక్షురాలు ఇనగంటి సునీత , టీడీపీ ఎస్టీ సె ల్ జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి ఏడుకొం డలు, బాపట్ల జనసేన పార్టీ నాయకులు కారు మూరి అంజనేష్, ఇమడాబత్తునిన వెంకయ్య నాయుడు, కరి నాగ ఫణేంద్ర , ఇనగంటి కిరణ్ , అంకిరెడ్డి అనూష్ , తదితరులు పాల్గొన్నారు



## సూర్యలంక తీరం వద్దకు కొట్టుకు వచ్చిన గుర్తు తెలియని మృతదేహం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సూర్యలంక సముద్ర తీరంలో పొగరు దగ్గర గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మెరైన్ పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా మృతుడు ఎక్కడ నుంచి వచ్చాడు, ఎలా మృతి చెంది ఉంటాడనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి తూట్లు

బల్లికురవ, మేజర్‌న్యూస్: గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే బల్లికురవ మండల అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. మండల అధికారులు ప్రతినెల మూడో శనివారం'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని 21 పంచాయతీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా గురువారం మండల



అధికారులు బల్లికురవ నాలుగు కూడలిలో చీపర్లు పట్టుకొని ఫోటోలు తీయించుకొని స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ముగించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ర్యాలీలు నిర్వహించడం, పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయడం, పరిశరాలను శుభ్రపరచడం,మొక్కలు నాటడం వంటివి ఈ కార్యక్రమాల్లో చెయ్యాల్సి ఉండగా పట్టుమని పది నిమిషాలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా వెళ్లిపోయారు. ప్రచారం కోసం కాకుండా స్వచ్ఛ దివస్ పాటించి శుభ్రత కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు కోరుకుంటున్నారు.



## సేవ్ కరేడు సేవ్ వినాయక విగ్రహం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కరేడు గ్రామంలో ఏర్పాటు చేసిన సేవ్ వినాయక విగ్రహాన్ని ప్రజలు నెల రోజులు భక్తిశ్రద్ధలతో పూజించి, దేవుని ఆశీస్సులు పొందారు. అనంతరం వినాయక విగ్రహాన్ని గ్రామ ప్రజలు, మహిళలు, పిల్లలు ఊరేగింపులో పాల్గొని సముద్రంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీని వాసులు, కలికి శివారెడ్డి, పాపన బోయిన లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని నరాలశెట్టివారి పాలెంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారముఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరిగేటటువంటి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరిం



చుకుని ఏక్ దిన్... ఏక్ గంట... ఏక్ సాథ్ నినాదంతో పూజ బాపూజీ అడుగుజాడలలో పట్టణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదానం చేపట్టడం నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఇస్లాంపేట మరియు నరాలశెట్టి వారి పాలెం ప్రాంతాల నందు డ్రైనేజీ పూడిక తీత పనులు, రోడ్ల వెంబడి పిచ్చి మొక్కల ను గ్రాస్ కట్టర్‌తో తొలగింపు చేశారు. అపరిశుభ్రంగా గృహ సముదాయాల మధ్య ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపు చేయడం ఇతర పారిశుధ్య పనులను పెద్ద ఎత్తున చేపట్టారు. 100శాతం ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దుకొనే క్రమంలో పట్టణంలోని ప్రజలు, వ్యాపార సముదాయాల యజమానుల సహకారం చాలా అవసరమని దయచేసి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు , శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణ, మెప్మా సిబ్బంది, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న యు.మౌర్య చంద్ర సిద్ధార్థ (10వ తరగతి), మాట మహేష్ బాబు (10వ తరగతి), కోడి.రాహుల్ (10వ తరగతి) జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఈవెంట్స్ క్రీడా పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభకనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈఎంపిక కార్యక్రమం ఈ నెల 20వ తేదీన యర్రగొండపాలెం ఎ.పి.టి. డబ్ల్యూ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణం నందు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి వారి పర్యవేక్షణలో యు. మౌర్య చంద్ర సిద్ధార్థ (అండర్ -18 ) హై జంప్ నందు పాల్గొని ప్రథమ స్థానం సాధించారు, మాట మహేష్ బాబు (అండర్ -16 కేటగిరి) 600 పరుగు పందెం నందు ప్రాతినిధ్యం వహించి ప్రథమ స్థానము కైవసం చేశారు. కోడి. రాహుల్ (అండర్ - 16 విభాగం) హై జంప్



నందు పాల్గొని జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్రస్థాయి వేదిక. అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల సెప్టెంబర్ - 27,28, 29 తేదీలలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరుగుచున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఎంపికైన సిద్ధార్థ, రాహుల్, మహేష్‌లు ప్రాతినిధ్యం వహించనున్నారు. అభినందన వెల్లువ ఓకే పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల ఆనందోత్సాహాలు వ్యక్తంచేశారు. క్రీడాకారుల కృషి, శిక్షణ, పాఠశాల మద్దతు ఈ విజయానికి కారణంగా నిలిచాయి. అభినందన కార్యక్రమంలో దోర్నాల మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్, పాఠశాల హెచ్.ఎం పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ , హెచ్. రామా నాయక్, జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్.అనసూయ దేవి, షేక్ రహమత్, టి.వెంకట శివ, షేక్ అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె.ఆవులయ్య, కె.ప్రసాద్ (ఆర్ట్), ఎం.అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి.సౌమ్య, జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి. చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌ను పి.రామా నాయక్‌ను, హెచ్.రామా నాయక్‌ను ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జవాన్ అంత్యక్రియల్లో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో మృతిచెందిన జవాన్ హావిల్దార్ మద్దసాని గోపి కృష్ణ పార్థీవ దేహం గురువారం స్వగ్రామమైన కంకటపాలెం చేరుకోగా గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలాతో కలిసి స్వర్గీయ మద్దసాని గోపి కృష్ణ పార్థీవ దేహంపై రీత్‌తో కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నివాళి అర్పించారు. ఆర్మీ అధికారుల కోరిక మేరకు సూర్యలంక ఎయిర్ ఫోర్స్ అధికారులు సైనిక వందనాలు సమర్పించగా స్థానిక బాపట్ల జిల్లా జిల్లా ఎస్పీ శ్రీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సిఐ శ్రీనివాసరావు సమ



క్షంలో సైనిక లాంఛనాలతో గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పిం చారు. జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా మరియు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివ రావులు జవాన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, భవిష్యత్తులో కుటుంబానికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని సంక్షేమాలను సమయానుకూలంగా అందే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు , సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, రాయపూడి శ్రీనివాసరావు, వీరా స్వామి, సింగయ్య, డి వెంకటేశ్వర్లు, వసంత రావు, పసుపులేటి ప్రసాద్, కొకి ధర్మా రెడ్డి, సూర్యలంక ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ మనోజ్ కుమార్ సింగ్, జిల్లా సైనిక్ వెల్ఫేర్ సిబ్బంది, ఎయిర్ ఫోర్స్ సిబ్బంది, 23 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా చర్చ జరపాలని, ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయ ఆహారాన్ని తీసుకోని ఆరోగ్యంగా జీవించాలనీ ఎపిఎం సుబ్బారావు అన్నారు. మండలం నందు గురువారం బయో రిసోర్స్ సెంటర్ డి.పి.ఎమ్.మొహన్, ఎపిఎమ్ సుబ్బారావు కలసి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంన్ని ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎపిఎమ్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ కేంద్రంలో అన్ని రకాల పురుగుల నివారణకు కాషాయాలు , పంట ఎదుగుదలకు ద్రావణాలు, పసుపు రంగు జిగురు అట్టలు, లింగాకార్షక బుట్టలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ వేసుకొని పురుగు మందులు లేని ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. బిఆర్‌సి యజమాని పూల విజయ ఆనంద్ కుమార్, చీరాల డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, సిసి శ్రీలక్ష్మి, విఓఎలు, రైతులు పాల్గొన్నారు.



## ఆలకూరపాడులో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు గురువారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామ సుబ్బారావు పాల్గొని గ్రామంలోని పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్ల మీద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి కార్యక్రమం వలన పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంగా ప్రజలందరూ ఉంటారని తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమాజానికి సేవ చేసేవారుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్, టిడిపి నాయకులు నార్ని మోహన్ రావు, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## పశువుల్లో గాలికుంటువ్యాధి నివారణ పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని సి.నాగులవరం గ్రామంలో పశువులకు గాలికుంటువ్యాధి రాకుండా నివారించడానికి చేపడుతున్న టీకాల కార్యక్రమాన్ని గురువారం జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ బి.రవి, పశువైద్యాధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో పశురైతులను గాలికుంటు వ్యాధినివారణకు చేపడుతున్న టీకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాతీయ గాలికుంటువ్యాధి నివారణకు టీకాల కార్యక్రమం వచ్చేనెల 15వతేదీ వరకు మండలంలో 5బృందాలుగా ఏర్పడి ప్రతిరోజూ టీకాలు వేస్తారని అదేవిధంగా గాలికుంటు లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపి పాడిరైతుల ఆర్థికాభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి అదేవిధంగా పలుసూచనలు సలహాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడిఏ డాక్టర్ రవి, సి.ఎస్.పురం ఏడీఏ డాక్టర్ రమేష్, మండల పశువైద్యాధికారి డాక్టర్ మునీర్, పశువైద్య సిబ్బంది, పశుపోషకులు, స్థానికులు పాల్గొన్నారు.



## వారానికి ఒకరోజు శ్రమదానంలో పాల్గొనాలి

రేపల్లె, మేజర్‌న్యూస్:పట్టణ ప్రజలు చెత్తలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే మునిసిపల్ వర్కర్లకు ఇచ్చి పట్టణ పరిశుభ్రతను కాపాడాలని మునిసిపల్ కమీషనర్ కె. సాంబశివరావు తెలియచేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదానం కార్యక్రమంలో భాగంగా గురువారం వినాయకుడి గుడి ఏరియాలో గల పోలీస్ క్వార్టర్స్ వద్ద ఉన్న చెత్త పాయింట్ ను మునిసిపల్ అధికారులు క్లియర్ చేయించి అక్కడి మహిళలతో ముగ్గులు వేయించి చెత్తను బయట పారవేయకుండా, మునిసిపల్ వర్కర్లకు ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ వారానికి ఒకరోజు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ రేపల్లెకు పాటుపడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమీషనర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, పట్టణ ఆదర్శ వేదిక ప్రెసిడెంట్ వై. కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్నలో జాగ్రత్తతో అధిక దిగుబడి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మొక్కజొన్నలో మొక్కల సాంద్రతపై దిగుబడి ఆధార పడి ఉంటుందని, తగిన జాగ్రత్తలు తీసు కుంటే ఆశించిన దిగుబడులు వస్తామని మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు తెలిపారు. తాళ్ళూరులు పోలం బడి క్షేత్ర పర్యటనలో భాగంగ మొక్కజొన్నలో ఎకరానికి 26,566 నుండి 33,333 మొక్కలు ఉండాలని, దుక్కి చేసిన నేల60-20 సెంటి మీటర్.మధ్య ఉండేటట్లు బోదెల చేపకొని అటు ఇటు మొలిసే విధంగా చూసుకున్నట్లయితే, సాంధ్రత తగ్గకుండా ఉంటుంది అలాగే నీటి సదుపాయం ఉండి, నేలను సిద్ధం చేసుకొని, మేలైన యాజమన్య పద్దతులు పాటించి, అధిక దిగుబడులు పొందవచ్చు అని అన్నారు. కార్యక్రమములో వి.వి.ఎ. సాయి, రైతులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులకు అభినందన సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఇటీవల మండల టిడిపి అధ్యక్షుడుగా భాద్యతలు చేపట్టిన బొబ్బూరి రమేష్, గత ఆరు సంవత్సరాలుగా మండలంలో టిడిపి అభివృద్ధికి విశేషకృషి చేసిన మండల టిడిపి మాజీఅధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డిని మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేసి టిడిపి మరింత అభివృద్ధి చేయడానికి కృషిచేయాలని తెలిపి బొమ్మనబోయిన వెంగయ్య, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రిలకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.కొత్తపల్లి టిడిపి నాయకులు యం.వెంకటరాజు, ఏ.వెంకటసుబ్బయ్య, ముప్పాళ్ల విక్రంరాజు, యం.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ఆరోగ్యమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలు ప్రజల కోసం ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఏక్ దిన్ ఏక్ గంట ఏ సాత్ స్వచ్ఛహిత సేవా కార్యక్రమాలలోలి భాగంగా గురువారం దర్శి స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చీపురు పట్టి చెత్తను ఊడ్చి పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించారు. ప్రజా భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మన ఇంటి పరిసరాలు పరిశుభ్రతతో సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఆమె వివరించారు. ఆరోగ్యమైన సమాజంతో అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు చైతన్యంతో ఇలాంటి మంచి కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో



ముందుకు రావాలని ఆమె కోరారు. కూటమి 16 నెలల పాలనలో ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా అనేక మంచి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఆరోగ్యమైన సమాజం కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆమె వివరించారు. అయితే కొందరు రాజకీయాల కోసం విమర్శలు చేస్తూ ప్రజలలో అపోహలు సృష్టిస్తున్నారని అలాంటివి నమ్మవద్దని ఆమె హితవు పలికారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్నారని చేసే ప్రచారంలో నిజం లేదని ఆమె కొట్టిపారేశారు. ప్రజా భాగస్వామ్యంతో మెడికల్ కాలేజీ లను సామాన్య ప్రజలకు చేరువ చేసే మహోత్తర కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా నడుస్తుందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దీనిపై రాజకీయం చేసే ప్రయత్నం ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. ప్రజలందరూ చైతన్యంతో ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో దర్శి తహసీల్దార్ ఏం. శ్రవణ్ కుమార్ , దర్శి ఎంపీడీఓ పి.కల్పన , మున్సిపల్ కమిషనర్ వై. మహేష్ , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్స్, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజలు, టీడీపీ, జనసేన, బిజెపి ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

బాపట్ల, మేజర్‌న్యూస్: స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయములో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. పనిలో ఉండే సమయంలో తప్పనిసరిగా గ్లౌజులు, మాస్కులు, బూట్లు వాడాలని, చెత్త సేకరణ తర్వాత చేతులు కడుక్కోవడం, సబ్బుతో శుభ్రపరచుకోవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే, తాగునీరు స్వచ్ఛంగా తీసుకో వాలఅని,శారీరక అస్వస్థత అనిపించినప్పుడు వెంటనే వైద్యుడిని



సంప్రదించాలి అని సూచించారు. అనంతరం కార్మికులకు వైద్య బృందం ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికీ మందులు అందజే శారు. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ మౌనిక, డాక్టర్ అద్దంకి నరేంద్ర కుమార్, పట్టణ ఆరోగ్య కేంద్రం వారి బృందం, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ సి. హెచ్.కరుణ పాల్గొన్నారు.



## గృహప్రవేశ మహోత్సవంలో అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఐనాబత్తిన గంగాధర్ రావు, చెన్నలక్ష్మి వారి నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, గంగాధర్ రావు, చెన్నలక్ష్మీలకు శుభాకాంక్షలు తెలిపిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగపురి స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీ ఆవరణములో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా గురు వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి ఎంపీడీఓ ఏ.రామకృష్ణ హాజరయ్యారు. గ్రామ పెద్దలు సిద్ది బుచ్చేశ్వరరావు, పృధ్వి లలిత మోహన్, నాసిక శివాజీ, పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. స్వచ్ఛ దేవాంగపురి ఏర్పాటు దిశగా దేవాంగపురి గ్రామ పంచాయతీ పరిశుభ్రత కొరకు ఆవరణ లో కలుపు చెట్లును శుభ్ర పరిచారు. ఎంపీడీఓ అందరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి గ్రామాన్ని పరిశుభ్రత గ్రామంగా అందరూ సహకరించవ



లసినదిగా కోరియున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్ది బుచేశ్వరరావు, సిద్ది సునీత ,నాసిక శైలజ, దున్న చిన్న రావు, దున్న శేషా లక్ష్మి, సజ్జా సూర్య బాలనందము, బండారు వెంకట సుబ్బారావు, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ఆశ వర్కర్లు , ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మోటార్ సైకిల్ అదుపుతప్పి ఇద్దరికీ గాయాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్ అదుపుతప్పి ఇద్దరు గాయాలైన సంఘటన గురువారం తెల్లవారుజామున కే.బిట్రగుంట హైవే సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింగరాయకొండ మండలం కలిగి గ్రామానికి చెందిన కామేపల్లి రవికుమార్ అతని స్నేహితులు మల్లికార్జున్‌తో కలిసి ఒంగోలు ఓజి సినిమా వెళ్లి తిరిగి వస్తున్నాగా తెల్లవారుజామున కే.బిట్రగుంట ఫైబర్ బ్రిడ్జి వచ్చేసరికి మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో రవికుమార్‌తో పాటు మల్లికార్జునకు తలకు తీవ్రమైన గాయాలైనాయి. దీంతో 108 ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు జరిగి మళ్ళీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నారు. అయితే జరిగిన సంఘటన స్థలాన్ని జరుగుమల్లి ఎస్సై బి.మహేంద్ర పరిశీలించి కేసు నమోదు చేస్తున్నారు.

## ఘనంగా జనసేన నేత విన్నకోట పుట్టినరోజు వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని పటేల్ నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన నాయకులు కేక్ కట్ చేసి స్వీట్‌లు పంచారు. అనంతరం పట్టణంలోని ఏరియా వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు పళ్ళు పంచారు. ఈ వేడుకల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పుట్టి పార్టీ శ్రీకృష్ణ, బాపట్ల మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

సూర్య పతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సైబర్ నేరాలు ఆర్థికపరమైన నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచడమే లక్ష్యంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. గురువారం చీరాలలోని ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్, రికార్డులు భద్రపరిచే గదులు, మహిళ హెల్ప్‌డెస్క్, స్టేషన్ లోని రికార్డులు, స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన నేరాలపై ఆరా తీసి మరోసారి అటువంటి నేరాలు జరగకుండా ఏవిధంగా ముందుకెళ్లాలి అనే విషయంపై సిబ్బందికి దిశనిర్దేశం చేశారు. పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధులు తదితర విషయాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ






మాట్లాడుతూ నాటు సారా గంజాయి కట్టడి చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటు సారా తయారు చేసిన అమ్మిన గంజాయి విక్రయించిన, రవాణా చేసిన, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. రకరకాల పద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం కొన్ని సంస్థలు రుణాల పేరుతో కొన్ని స్కీములు తెచ్చి ప్రజలను మోసం చేయడం జరుగుతున్నాయని వాటిపై పూర్తిస్థాయిలో దృష్టి సాధించి నియంత్రిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల రూరల్ సర్కిల్ సీఐ శేషగిరిరావు, చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పట్టు వస్త్రాలు, పూలమాలలు, ఆభరణాల తో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ ఐనాబత్తిన గంగాధర్ రావు, చెన్నలక్ష్మి వారి నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి, గంగాధర్ రావు, చెన్నలక్ష్మీలకు ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పండిట్ దీనదయాల్ జయంతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకటసత్యం అధ్వర్యంలో గురువారం సిఎస్ పురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీనదయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి విశేషకృషి చేసిన దీనదయాల్ పండిట్‌ను స్ఫూర్తిగా తీసుకుని బిజెపి అభిమానులు ప్రతిఒక్కరు పార్టీఅభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్లసత్యం, పాశం రామకృష్ణ, ఇండ్ల ధనలక్ష్మి, ఆర్.రాయుడు, రెబ్బచౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ కిరీటి పురస్కారానికి ఎంపికైన జాలాది మోహన్



చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుభాష, సంస్కృతి, తెలుగు వైభవం ,తెలుగు సాహిత్యం తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తున్న అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఈ నెల 28 ఆదివారం బిర్లా ఆడిటోరియం హైదరాబాద్‌లో ప్రముఖకవి, రచయిత, వ్యక్తిత్వ వికాసకులుజాలది మోహన్‌ను ప్రముఖుల సమక్షంలో గణంగా సన్మానించి సాహితీ కిరిటి పురస్కారాన్ని అందించనున్నారు. జాలాది మోహన్ వ్యక్తిత్వ వికాసకులుగా వేలాది మంది విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. మద్యపాన నిషేదించాలని పోరాటం చేసారు. కరోనా సమయంలో వేలాది మందికి, అన్నదానం, వస్త్రదానం చేశారు. సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ ద్వారా వందలాదిమంది కవులను, కళాకారులను సత్కరించారు. జాలాది మెహన్ సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ స్థాపించి తెలుగు భాష,సాహిత్యం,తెలుగు కళల పరిరక్షణకు నిరంతరాయంగా విశేష కృషి చేస్తున్నారు. ఇటువంటి వ్యక్తి పురస్కారానికి ఎంపిక కావటం చాలా అభినందనీయమన్నారు.

## విమానాశ్రయ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలూరు గ్రామ పరిధిలో విమానాశ్రయంకు కేటాయించిన భూములను జిల్లా కలెక్టర్ పి. రాజబాబు పరిశీలించారు. గురువారం ఆలూరు గ్రామ పరిధిలో విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూములను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పరిశీలించారు. ఈ భూములకు సంబంధించిన మ్యాపును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజబాబు మాట్లాడుతూ విమానా శ్రయానికి కేటాయించిన స్థలానికి సంబంధించి భూముల రికార్డులు, సర్వే నంబర్లు స్కెచ్ సిద్ధంగా ఉంచాలన్నారు. అల్లూరు -



ఆలూరు కనెక్టివిటీ రోడ్డులో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్డీఓ కళావతి, తహసిల్దార్ శాంతికుమారి పాల్గొన్నారు.



## 1793 జీవోను రద్దు చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో వినతి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపూర్ పట్టణ కాపు, బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బలిజ నాయకులుతో ఎటువంటి చర్చలు జరుపకుండా ఏకపక్ష ముగా దొమ్మరి కులం వారిని గిరి బలిజగా మారుస్తూ గత నెల 14వ తేదీన 1793 జీవో విడుదల చేసి నందున ప్రభుత్వం నిర్ణయంను రాష్ట్ర వాప్తము బలిజ/కాపు సంఘములు తమ నిరసనను తెలియచేయుచు మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఎదుట 1793ను రద్దు పరచాలి అని గతము లో సీఎం చంద్రబాబు నాయుడు 10 శాతం కాపులకు విద్య ఆర్థిక ఉద్యోగ పరమైన అంశాలు కాపు లకు మేలు జరుగు విధంగా అసెంబ్లీ నందు బిల్ పాస్ చేసి నా కూడా గత ప్రభుత్వం ఆ జీవోను రద్దు పరచి నందున రాష్ట్ర స్థాయి లో కాపు లకు తీరని అన్యాయం జరిగినందున ప్రస్తుతం సీఎం ఈడబ్ల్యూఎస్ ఐదు శాతం ను పునరుద్ధరణ చేయాలి అని కోరుతూ నినాదాలు చేస్తూ జాయింట్ కలెక్టర్ ఆఫీస్ నందు వినతిపత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమం నందు నాగరాజు, బాలు, దొడ్డ రవి, పోచం కృష్ణారావు, విజయరావు, నరసింహారావు, మెడిద సాయి, తాడి వెంకట్, పసుపుల వెంకట్, పోతాం ప్రసాద్, నారాయణ, బెల్లంకొండ గోపి, చవిడిశెట్టి వెంకటేశ్వర్లు, బండి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేగు బంధమే ఆ తల్లికి యమపాశమైంది..!

◆డబ్బులు కోసం
కన్నతల్లిని కడతెర్చిన కొడుకు
◆బాపట్లలో విషాద ఘటన

బాపట్ల, మేజర్‌న్యూస్: పురిటి నొప్పులు భరించి..నవ మాసాలు మోసిన ఓ కన్నతల్లిని పేగు బంధం కాటేసింది. గోరుముద్దలు తినిపిఒచి.. ప్రేమానురాగాలు చూపించిన ఆ పిచ్చి తల్లికి చివరికి ఆపేగుముడే యమపాశమైంది. కొడుకు అనే అర్థానికి కళంకం తెచ్చేలా ఓ ప్రబుద్ధుడు ఏకంగా కన్నతల్లిని కేవలం డబ్బుల కోసం హత మార్చాడు. ఈ ఘటన బాపట్లలోని పూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు లో చోటుచేసుకుంది. చెత్తను శుద్ధి చేయు షెడ్డు దగ్గర పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పెనిమిటి రమణమ్మకు పనిచేస్తుంది. ఆరు నెలల జీతం ఒక్కసారే వచ్చింది. దీంతో తల్లి వద్ద అధిక మొత్తంలో డబ్బులు ఉండటాన్ని గమనించిన కొడుకు జాలయ్య డబ్బులు కోసం తల్లి రమణమ్మతో గొడవకు దిగాడు.



మద్యానికి బానిసైన కొడుకుకు డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో వారిద్దరి మధ్య కొద్దిసేపు గొడవ నెలకొంది. దీంతో ఆగ్రహించిన కొడుకు జాలయ్య కన్నతల్లి అని ఏమాత్రం చూడకుండా డబ్బులు ఇవ్వలేదని కోపంతో ఇనుము రాడ్డుతో దాడిచేసారు. తలకు తీవ్ర గాయమైన తల్లి రవణమ్మ అక్కడకక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేశారు. మద్యం తాగేందుకు కేవలం డబ్బుల కోసం తల్లిని ఘోరంగా చంపిన తీరును చూసి స్థానిక ప్రజలు ఆందోళన చెందారు.

# వాసవి మాత,శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకారం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు గురువారం నాటికి నాల్గవ రోజుకు చేరాయి.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ గాయత్రి దేవి గా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.అమ్మవారి పూజలో పులికొండ మల్లికార్జునరావు.. సీతారత్నం,తూనుగుంట్ల చిత్తరంజన్ వెంకట సుబ్బారావు గుప్తా..ఝాన్సీ రాణి,మద్దుల వెంకట రామలింగేశ్వర రావు..నాగమణి,బూర్లె చంద్రశేఖర్ హారిక,కోట సోమ శంకర కృష్ణ కిషోర్..వెంకట స్వప్న,కాకరపర్తి హనుమంతరావు.. తులసి,బూర్లే వెంకట శ్రీహర్ష..వెంకట వైష్ణవి, మాటూరు రామకృష్ణ ఉమాశంకర్..గృహలక్ష్మి దంపతులతో పాటు మరో ఏడుగురు దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.లక్కీ డీప్ ప్రైజ్ ను మద్దుల రాంప్రకాష్ స్పాన్సర్ చేశారు.బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.రాత్రి గం 7 లకు తూనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణిల ఆధ్వర్యంలో తిరుమల.. తిరుపతి దేవస్థానములు దాససాహిత్య ప్రాజెక్ట్ శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి భట్టిప్రోలు వారిచే శ్రీ వాసవి అమ్మవారి సంకీర్తనలు అనంతరం కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానము దాస సాహిత్య ప్రాజెక్ట్ బాలగోపాల భజన మండలి భట్టిప్రోలు వారిచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. లక్కీడీప్ ప్రైజును అద్దేపల్లి కి చెందిన మద్దుల





చంద్ర కిషోర్ కుమార్తె మద్దుల నాగసాయి సంహిత స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ధాన్యలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా నాలుగవ రోజు గురువారం రోజున ధాన్యలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఈ సందర్భం గా భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## పరిశ్రమల్లో భద్రత, పర్యావరణ నిబంధనలు తప్పక పాటించాలి

### నిరంతరం అధికారులు పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పరిశ్రమలలో భద్రత, పర్యావరణ సంబంధ నిబంధనలను కచ్చితంగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో జిల్లా పరిశ్రమల కేంద్రం, ఫ్యాక్టరీలు, కార్మిక, ఏపీఐఐసీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ తరహా పరిశ్రమలు, వాటికి ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు, అనుమతులు మంజూరు చేస్తున్న విధానం, భద్రతా ప్రమాణాలు, కేంద్ర, రాష్ట్ర పథకాలను అమలు చేస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. సంబంధిత వివరాలను ఆయా శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ కార్మికులకు భద్రతాపరంగా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ దిశగా ప్రత్యేక డ్రైవ్ నినిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ దిశగా ఉన్న మానవ వనరులను సమర్ధంగా వినియోగించుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. పరిశ్రమలలో ఎలాంటి ప్రమాదాలు జరగరాదన్నదే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవరెడ్డి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి దేవీ, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మదన్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి. ఈశ్వర్ చంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేస్‌లో అప్లికేషన్స్ ఆఫ్ ల్యాబ్ వ్యూ ఫర్ ఇన్స్ట్రుమెంటేషన్, కమ్యూనికేషన్‌పై శిక్షణ




టంగుటూరు,మేజర్‌న్యూస్:స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎనిమిది రోజులు 17-09-2025నుండి 25-09-2024 స్కిల్ కోర్సు శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బిటెక్ మూడోవా సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, శిక్షకుడిగా డాక్టర్ ఎస్‌వి నరేష్, పి.సూర్యభరత్, విఎల్ సత్యనారాయణ, ఎం. దుర్గా కోమలి ట్రైనర్స్‌గా తమ సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్లికేషన్స్ ఆఫ్ లాబ్ వ్యూడిజైన్ ఆటోమిషన్స్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ డేటా ప్రాసెసింగ్ డెవలప్మెంట్ ఆఫ్ లూప్ స్టేట్మెంట్స్ అండ్ కోడ్ టెక్నిక్స్ అను అంశాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డిజైనింగ్, ఎన్కోడర్, డీకోడర్ డిజైన్ చేయిపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ లాబ్ వ్యూ నూతన పరికరం డిజైన్ వెరిఫికేషన్ ద్వారా కెరీర్ వృధికి, మెరుగైన ఉత్పత్తి, పనితీరు మరెన్నో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని విద్యార్థులకు తెలియచేశారు.అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం. అప్పారావు, పాల్గొని విద్యార్థులకు ఇలాంటి శిక్షణా ద్వారా నైపుణ్యం మెరుగుపరుచుకోవలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 25వ తేది ఉదయం చీమకుర్తి లోని రామతీర్థం-ఒంగోలు కు వెళ్ళు ఎన్ఎస్‌పి కాలువలో అనగా తూర్పు బైపాస్ జంక్షన్‌కి దగ్గరలో గల ఎలురివారిపాలెం లాక్‌ల దగ్గర మొదటి డ్రాఫ్ట్ వద్ద సుమారు 35-40 సంవత్సరాలు కలిగిన ఒక గుర్తు తెలియని మగ శవం నీళ్లలో తేలియాడుతూ వున్నది. సదరు శవం యొక్క కుడి చేతి మీద అమ్మా-నాన్న మరియు కుడి చేతి మణికట్టు వద్ద నాని అని పచ్చ బొట్టు వున్నది. సమాచారం తెలిసిన యెడల చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌లో తెలియ పరచగలరు. కేసు నమోదు చేసి చీమకుర్తి ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే విడుదల చేయాలి: సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు అందించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలు, ఎన్ఎస్ఎఫ్‌డిసి, రుణాలు, ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి రుణాలను అందించడంలో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాప్యం చేయటం వలన, షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. గురువారం ఒంగోలులోని ఎంఎస్‌పిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులు బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాల కొరకు ఒక సంవత్సరం కాలంగా ఆశగా ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రుణాల అందించడంలో జాప్యం చేస్తున్నారని సుజన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చొరవ తీసుకొని, ఈ సమస్యను తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం చూపాలని సుజన్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దె త్యాగరాజు, డి.అప్పారావు, ఎమ్మెస్ పిఎస్ ప్రతినిధులు పట్రా బంగారం, తేళ్ల జయకుమార్, కత్తి శేషారావు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఉంటా



పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జాతీయ సేవా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌కు చెందిన రెకోమక్స్ కాంట్రాక్ట్ కంపెనీ డైరెక్టర్ దాట్ల రాజా పాల్గొన్నారు .ఈ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన సభలో సమాజంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డైరెక్టర్ రాజా ను విశ్వబ్రాహ్మణ సంఘ%శీ% ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని దానికి సరైన మార్గం చదివేనని అన్నారు. పేదరికంతో చదువు ఆగకూడదని అలాంటివారు ఉంటే కచ్చితంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు .అలాగే వృత్తిదారులకు కంపెనీ నుండి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సేవా సంఘానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటాపురం ఆచారి మండల సంఘ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ సంఘ ప్రధాన కార్యదర్శి టి.నాగేంద్ర ప్రసాద్, కోశాధికా రావినూతల శ్రీనివాస్, అద్దంకి పట్టణ సంఘ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసులు, కొండముది బాబూజీ, బొల్లాపల్లి శ్రీనివాస్చార్యులు సంఘ పెద్దలు మురికిపూడి ఓంకార్‌శర్మ, కోటపాటి శ్రీనివాసులు, విశ్వబ్రాహ్మణ సంఘీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ, శాసనమండలిలో ఆమోదం చేసినందుకు సంబరాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభ, శాసన మండలిలో ఆమోదింపజేసి చట్టరూపం కల్పిస్తున్నందుకు కూటమి ప్రభుత్వా నికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, బిజెపి కేంద్ర రాష్ట్రనాయకత్వానికి, శాసన మండలిలోనే ప్రతిపక్ష నాయకత్వానికి మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బొంత ఏసుదాసు మాదిగ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చీమకుర్తిలోని ఎస్సీ కాలనీలో కేక్ కటింగ్ నిర్వహించి వర్గీకరణ ప్రతిఫలం అందుకున్న చీమకుర్తి క్రిస్టియన్ పాలెంకు చెందిన కొత్త రమేష్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాట ఫలితంగా మాదిగ బిడ్డలు ఉద్యోగాలు పొందుతున్న వేళ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు జంద్రాజు పల్లి యాకోబు మాదిగ, ప్రధాన కార్యదర్శి బుట్టి సాల్మన్, ఆలూరి చిరంజీవి, పట్రా నాగరాజు, గుంటూరు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మతులకు ఎంపీపీ రూ.3లక్షల నిధులు మంజూరు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం లోని మువ్వావారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరమ్మతులకు రూ.3 లక్షలను మండల పరిషత్ నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ఎం. పి. పి., యద్దనపూడి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ సభ్య సమావేశంలో గ్రామ సర్పంచ్ బొడ్డు రవి ఎంపీపీ పాఠశాలకు మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరడంతో స్పందించిన ఎంపీపీ మండల పరిషత్ నిధులనుంచి నిధులు కేటాయిస్తానని ఎంపీపీ సమావేశంలోనే హామీ ఇచ్చారు. దీంతో గురువారం మువ్వారిపాలెం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పరిశీలించి. పాఠశాలకు మరమ్మతులకు అవసరమైన 3 లక్షల రూపాయలను మండల పరిషత్ నిధుల నుండి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కోటేశ్వరరావు, ఎనికపాటి లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చామ పంట సస్యరక్షణపై అవగాహన



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : చామ పంటలో అధిక దిగుబడి సాధించడానికి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దర్శి పరిశోధన క్షేత్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం ఈతముక్కల పంచాయతీ పరిధిలో సాగు చేస్తున్న చామపంట సాగు చేసే యాజమాన్యానికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తపట్నం ఉద్యాన శాఖ అధికారి ఎన్ తేజ విహెచ్‌ఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్సీ ,ఎస్టీ ఎండి,మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌లను కలసిన హల్చల్ జహీర్



పొదిలి, మేజర్‌న్యూస్: తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండి నాయక్ మరియు మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని గురువారం జనసేన నాయకులు హల్చల్ జహీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ ఎస్సీ, ఎస్టీ ఫైనల్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండి నాయక్ మరియు ఏపీ మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో వారు మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా హల్ చల్ జహీర్ ఆకాంక్షించారు.

## ఘనంగా బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో ఫార్మసిస్ట్ డే వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్: మండలంలోని కంబాలపాడు బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో గురువారం ఫార్మసిస్ట్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమం బిట్స్‌ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారప శెట్టి నాయుడు ఆధ్వర్యంలో, బిట్స్ కాలేజీ ఇన్‌చార్జ్ మద్దుల శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఫార్మసిస్ట్‌లు కేవలం మందులు ఇచ్చే వారు మాత్రమే కాదని, వారు సమాజ ఆరోగ్య రక్షకులని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నారపశెట్టి నాయుడు మాట్లాడుతూ బెల్లంకొండ ఫార్మసీ కాలేజీ నుండి అనేక ప్రతిభావంతులైన విద్యార్థులు బయటకు వెళ్లి పేరు తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం చదువుకునే విద్యార్థులు కూడా కష్టపడి చదివి, ప్రజల ఆరోగ్య భద్రతలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫార్మసిస్ట్ ప్రాధాన్యం, ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రసంగాలు చేశారు.

సూర్య
www.suryaa.com



# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం:కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యానికి పరిసరాల పరిశుభ్రతే సోపానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం, చీరాలలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ కూరగాయల మార్కెట్ కూడలి నుండి క్లాక్ టవర్ వరకు రోడ్లను శుభ్రపరచి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని ఆయన తెలిపారు.



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని ఆయన తెలిపారు. చెట్లను పెంచటం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని ఆయన అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకుండా వస్త్రంతో తయారుచేసిన సంచులను మాత్రమే వాడాలని ఆయన అన్నారు. నెహ్రూ కూరగాయల మార్కెట్ నుండి క్లాక్ టవర్ వరకు ఉన్నటువంటి ప్రతి షాపును ఆయన తనిఖీ చేశారు. షాపులో ప్లాస్టిక్ వాడకం ఉందా లేదా అని షాపు యజమానులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ బాపట్ల జిల్లా దిశగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం క్లాక్ టవర్ కూడలిలో ఏర్పాటుచేసిన మానవహారంలో పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, చీరాల తహసిల్దార్ గోపికృష్ణ,చీరాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల మెప్మా సిటీ మేనేజర్ డొక్కా చిన కొండయ్య, చీరాల రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## జల వనరులను సంరక్షించుకోవాలి

సూర్య ప్రతినిధి బాపట్ల: జల వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గ్రామీణ అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్ర మంత్రి ఢిల్లీ నుంచి అన్ని రాష్ట్రాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం గురువారం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లాకలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ హాజరయ్యారు. జల వనరులను అన్ని ప్రాంతాలలో పరిరక్షించుకోవడానికి జల సంచి జాన్ భాగే దారి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంగా జల శక్తి అభియాన్ అమలు జరుగుతోందన్నారు. అమృత్ సరోవర్ లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జల సురక్ష, జల శక్తి మంత్రాలయ పేరుతో చేపడుతున్న కార్యక్రమాలన్ని ప్రజా ప్రయోజనం కొరకేనన్నారు. ప్రజల కొరకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదఉల్లగల్లు గ్రామంలో శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ యశ్వంత్ కుమార్ ట్రేడర్స్‌ను ముండ్లమూరు మండల ఎన్ఫోర్స్మెంట్ టీం తనిఖీ చేశారు. ఈ తనిఖీలు తాహసిల్దార్ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు పాల్గొన్నారు. ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేయాలి. అదే విధంగా రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలి. అదేవిధంగా ఈ పాస్ యంత్రంలో ఉన్న స్టాకు భౌతికంగా ఉన్న స్టాకు సమానంగా ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అప్డేట్లో ఉంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఎరువులు యం. ఆర్. పి కన్నా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే అట్లు డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకోబడును అన్నారు.మండలంలో ఎరువులు కొరత సృష్టితే అటువంటి డీలర్లపై తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## నూజిల్లపల్లిలో వైద్య శిబిరం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నూజిల్లపల్లి గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలలో స్వస్థనారి ససక్త పరివార్ అభియాన్ కార్యక్రమం కింద వైద్య శిబిరాన్ని మారెళ్ళ వైద్యాధికారులు నిర్వహించారు మొత్తం 110 మందికి మహిళలు చిన్నారులు వృద్ధులకు బిపి షుగర్ ఆస్తమా వంటి వ్యాధులకు మందులు పంపిణీ చేశారు అదేవిధంగా క్యాన్సరు పొగాకు తాగటం వలన కలిగే నష్టాలు గుండె జబ్బులు, యుక్తవయసులోని స్త్రీలకు, స్త్రీలకు ప్రత్యుత్పత్తి అవయవ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ బి.మధు శంకర్, సిహెచ్‌ఓ డి.వెంకట్రావు, సచివాలయ సిహెచ్‌ఓలు రాజేశ్వరి, కిరణ్, శశి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవిగా దర్శనమిస్తున్న పోలేరమ్మ



బల్లికురవ, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం నక్కబొక్కలపాడు గ్రామంలో వేంచేసిన పోలేరమ్మ కాత్యాయని, లక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ముందుగా కాత్యాయని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దేవి చతుర్భుజాలను కలిగి,కుడి వైపున అభయ హస్తాన్ని, వరద ముద్రను, ఎడమ వైపు పద్మాన్ని, ఖడ్గాన్ని ధరించి ఉంటుంది.నవదుర్గలలో ఆరవ రూపమైన కాత్యాయనీదేవిని ఆరాధించడం వల్ల రోగ, శోక, భయాలను తొలగించుకోవచ్చునని పండితులు తెలిపారు.

## మండలంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు ఆధ్వర్యంలో సిబ్బంది అంతా కలసి సామూహికంగా చెత్తను శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేయడానికి సామూహికంగా ప్రజలను చైతన్యం చేసి అందరూ కలిసి పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలను శుభ్రం చేసి శ్రమదానం చేయడం జరిగింది. అలాగే అన్ని పంచాయతీలలోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలను ఎంచుకొని పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలు అందరూ కలిసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రభుత్వం పిలుపు ఇచ్చిన మేరకు ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్యక్రమంలో కొమరోలు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, జనార్ధన్, నాయబ్ రసూల్, వీఆర్వోలు రమణారావు, పాండు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు అధ్యక్షతన పండిట్ దీన దయాల్ జయంతి నిర్వహించారు. పండిత్ దీన దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాత ఆంజనేయులు ప్రవీణ్ లక్ష్మి డాక్టర్ కిరణ్ కుమార్ శివప్రసాద్ వలి రామయ్య మహబూబ్ ఖాన్, వెంకటేశ్వర్ రెడ్డి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముప్పాళ్లపాడులో దేవి శరన్నవరాత్రులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నముప్పల పాడులో వెలసిన శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానం నందు దేవి శరన్నవ రాత్రులు ఆలయ పూజారి పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ, గ్రామ ప్రజల సహాయ సహకారములతో ఈ నెల 22వ తేది నుంచి అమ్మవారు రోజుకొక దర్శనం ఇవ్వడం జరుగుతుంది. గురువారం అమ్మవారు శాకాంబరి అవతారంలో ప్రత్యేక దర్శనాలతో పూజలదుకున్న అమ్మవారు గ్రామంలోని వారందరూ అమ్మవారిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామస్తులకు పూజారి పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ తెలియజేశారు.



## పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ప్రపంచంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పండిట్ దీన్ దయాల్ 109వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీబిజెపి అధ్యక్షులు ముని కుమారి మల్లికార్జున రావు, కొండ్రు పిచ్చయ్య, నాగ రమేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ బిజెపి మాజీ అధ్యక్షులు నల్లబోతుల వీరాంజనేయులు యాదవ్, డి.నాసరరెడ్డి, ఎస్.శివప్రసాద్, ఎస్.బాలు, అన్నా గురునాథం, ఎస్.బాల ప్రసాద్, ఎస్.సోమ శేఖర్, ఎస్.సాయి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## 1793 జీవోను వెంటనే రద్దు చేయాలని తహసిల్దార్‌కు వినతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: దొమ్మరి కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం గిరి బలిజగా గుర్తిస్తు జీవో నెంబర్ 1793ను వెంటనే రద్దు చేయాలని త్రిపురాంతకం మండల కాపు, బలిజ నాయకులు గురువారం స్థానిక తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆవుల వెంకటేశ్వర్లు, పాతకోటి చిన్న వెంకటేశ్వర్లు, నరసింహారావు, గాధం శ్రీను, ఏలిసెట్టి సూర్యనారాయణ, జెన్నే గురునాథం, వెన్నం వెంకటేశ్వర్లు, పసుపులేటి కృష్ణ, దాసరి కోటి, ఆవుల ఏడుకొండలు, అక్కిసెట్టి మని, ఆవుల మల్లికార్జున, కటికి శ్రీనివాసులు, ఆవుల మహేష్ నాయుడు పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి, పోలీస్ స్టేషన్‌లను పరిశీలించిన ఎస్పీ

### – జిల్లాలో సైబర్ క్రైమ్, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం లా అండ్ ఆర్డర్ పై సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పీ ఉమామహేశ్వర్

సూర్య ప్రతినిధి బాపట్ల: గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. గురువారం ఈపూరుపాలెం, వెదుళ్ళపల్లి, సిసిఎస్ పోలీస్ స్టేషన్‌లను, పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని, స్థానికంగా ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్‌ను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ముందుగా వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ మరియు దాని పరిసరాలను, అనంతరం సీసీఎస్ స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధులు, శాఖాపరంగా వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని మహిళా సహాయ డెస్క్ వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారిని అడిగి, ఆమె పనితీరు, బాధ్యతల గురించి వివరంగా తెలుసుకు న్నారు. వారు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించి, సంబంధిత అధికారులకు సమాచారం అందజేసి, చట్టపరంగా సమస్యను పరిష్కరించే బాధ్యత మహిళా హెల్ప్ డెస్క్‌లో విధులు నిర్వహించే అధికారికి ఉందని ఆయన తెలిపారు.నేరాలను అరికట్టడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకమని, ప్రతి ఒక్కరు దీనిని అందిపుచ్చుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వారి కదలికలపై నిఘా పెంచాలని ఆదేశించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి వారి భవిష్యత్తును అంధకారంగా మార్చే గంజాయి వంటి పదార్థాల విక్రయాలను కట్టడి చేసి యువతలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి.హరికృష్ణ, వెదుళ్లపల్లి ఎస్సై పి.భాగ్యరాజ్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.